ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 10-02-2026 పేజీలు : 16

గుండాలమిట్టలో ఘర్షణ

## మహిళపై కత్తితో దాడి

- రెండు కుటుంబాల మధ్య గొడవ
- తీవ్రంగా గాయపడిన కానుగు బక్కమ్మ
- 108లో ఆసుపత్రికి తరలింపు

గరిడేపల్లి, ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని గుండాలమిట్టలో సోమవారం రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ తీవ్ర హింసకు దారితీసింది. ఆవేశంలో ఒక మహిళ మరో మహిళపై కత్తితో దాడి చేయడంతో బాధితురాలు తీవ్రంగా గాయపడింది.



7 పేజీలో...

## మా భూములు మాకే కావాలి..!

- రిజర్వాయర్ నిర్మాణం చేపట్టవద్దు
- కొద్దిపాటి వ్యవసాయ భూములపైనే మా ఆధారం
- అభిప్రాయ సేకరణ సభలో రెవెన్యూ అధికారుల ముందు తేల్చి చెప్పిన రైతులు
- మీ వ్యవసాయ భూములలో ఏ రకమైన పంటలు
- ఇతర తోటలు ఉన్నాయో వాటి వివరాలు చెప్పండి
- రెవిన్యూ అధికారులు రైతులకు సూచన
- ఎట్టి పరిస్థితుల్లో మా భూములు ఇవ్వలేం
- రిజర్వాయర్ నిర్మాణం చేపట్టవద్దని రైతులు అధికారులకు వినతిపత్రాలు అందజేత
- ప్రభుత్వ ఆదేశాల మేరకే అభిప్రాయ సేకరణ రైతులకు సూచించిన అధికారులు
- పోలీస్ బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు బల్మూర్ లో రైతాంగంతో సమావేశం

బల్మూర్ (అచ్చంపేట) ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూర్ మండలంలో చేపడుతున్న రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం పనులకు అన్ని అడ్డంకులే 2021.- 2022 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణానికి భూములు కోల్పోయే రైతుల నుంచి ఇప్పటివరకు అటు అధికారులు ఇటు ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతుల అభిప్రాయాలు తీసుకోలేదు ఈ ప్రాంత రైతంగం మాకు రిజర్వాయర్ వద్దు మా భూములు మాకే ముద్దు అంటూ సంవత్సరాల తరబడి నుంచి పోరాటాలు కొనసాగిస్తున్నారు

16 పేజీలో...

## బాధితులకు ఎల్లవేళలా అండగా ఉండాలి



- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహణ.

13 ఫిర్యాదుల స్వీకరణ.

వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు.

ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి, పరిష్కరించాలని ఆదేశాలు.

13 పేజీలో...

## ప్రతి బ్యాంకు ఖాతాదారులు కేవైసి అప్‌డేట్ పూర్తి చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



13 పేజీలో...

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ ఓనర్, డ్రైవర్ పై కేసు నమోదు



11 పేజీలో...

జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అవమానించిన వారిని

## కఠినంగా శిక్షించాలి

మల్యాల. ఫిబ్రవరి 09( విజన్ ఆంధ్ర ): మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం తెల్లాపూర్ గ్రామంలో సామాజిక సంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఈ నెల 7వ తేదీన కొందరు దుండగులు కాలితో తన్ని అవమానించిన ఘటనను నిరసిస్తూ. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గంగస్వామి మాట్లాడుతూ. దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తుల విగ్రహాలను ఇలా అవమానించడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇటువంటి సంఘ విద్రోహ శక్తులపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మహనీయుల ఆశయాలకు విఘాతం



కలిగించే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, లక్ష్మణ్ మరియు ఇతర సంఘ సభ్యులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు ప్రత్యక్ష వేదికగా ప్రజావాణి

7 పేజీలో...

# పైపులైన్ మరమ్మతులు చేపట్టిన సర్పంచ్ - కొండ రాజమ్మ



మల్దూర్, ఫిబ్రవరి 09 విజన్ ఆంధ్ర: మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని నాలుగో వార్డులో గత కొద్ది రోజులుగా పైపులైన్ లీకేజీ ఏర్పడడంతో వార్డు ప్రజలతో సమస్యను తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ వెంటనే స్పందించి ప్రజలకు సురక్షిత మంచి నీరు అందించడం కోసం పంచాయతీ సిబ్బందితో పైప్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టి లీకేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. పైప్ లైన్ లీకేజ్ సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన సర్పంచ్ కొండ రాజమ్మ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు సభ్యులు లాకావత్ లక్ష్మీ తిరుపతి, 5వ వార్డు సభ్యులు మాందరపు రవళి ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు సభ్యులు గొట్టం లక్ష్మినారాయణ, భూక్య నరేష్, యూత్ అధ్యక్షులు లకావత్ రాజేందర్, ఆంబోతు స్వామి నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొంపల్లి సర్కిల్--56 ప్రజావాణిలో ప్రజల సమస్యలకు ప్రాధాన్యం: ఆరు వినతులు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి



కొంపల్లి, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): కొంపల్లి జీహెచ్ఎంసి సర్కిల్--56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 6 వినతిపత్రాలు స్వీకరించబడినట్లు అధికారులు వెల్లడించారు. స్వీకరించిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిందిగా డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి వేదికను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ అవుతాయని, సమస్యల పరిష్కారంలో వేగం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "పెట్టుబడులపై అవగాహన కార్యక్రమం..

గంభీరావుపేట ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున కామర్స్ డిపార్ట్మెంట్ విభాగ అధ్యాపకులు మహేష్, జగన్నాథం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన ముఖ్య వక్తలుగా లక్కం గణేష్ మాట్లాడుతూ, డబ్బులు సంపాదించడం ఎలా మరియు వాటిని ఏవిధంగా పొదుపు చేస్తే లాభాలు ఆర్జించవచ్చు అనే విషయాల గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి నగర్‌లో ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

### చింతల్ సర్కిల్ కమిషనర్ లావణ్యకు బీజేపీ నేతల వినతి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): 281 డివిజన్ పరిధిలోని రంగారెడ్డి నగర్ సర్కిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ క్యాంటీన్ను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతలు చింతల్ సర్కిల్ కమిషనర్ లావణ్య ని కోరారు.

ఈ మేరకు సోమవారం చింతల్ సర్కిల్ ప్రజావాణిలో జీహెచ్ఎంసీ అధికారులకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి నగర్ పరిసర ప్రాంతాలు పెద్ద పారిశ్రామిక వాడగా ఉన్నాయని, రోజూ వేలాది మంది కార్మికులు, లేబర్ వర్గాలు ఈ ప్రాంతానికి వచ్చి పనులు చేస్తుంటారని నేతలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి కార్మికులకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ క్యాంటీన్‌ను రంగారెడ్డి నగర్ శివాజీ చౌక్ వద్ద ఏర్పాటు చేయడం అత్యవసరమని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇన్‌చార్జ్




నందనం దివాకర్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పరిష వేణు , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , శ్యామ్ , గజానంద్ , నారాయణ గౌడ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు వల్ల కార్మికులు, పేద ప్రజలకు మేలు జరుగుతుందని, వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు జీహెచ్ఎంసీ అధికారులను కోరారు.

# బిఆర్ఎస్ అధ్వర్యంలో అయిజ మున్సిపాలిటీలో భారీ ర్యాలీ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అలంపూర్ ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మెన్ అభ్యర్థి సిఎం.సురేష్ అద్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పట్టణంలో 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో భారీ ర్యాలిని నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా పలు వార్డులలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, అయిజ పట్టణంలో నీతివంతమైన పాలన కెసిఆర్ ప్రభుత్వం హయాంలో అందించామని రోడ్ల విస్తరణ,అంతర్గత రోడ్లు,డ్రైనేజీలు,,24గంటల మంచి నీటి సదుపాయం కల్పించామని మరోసారి సుపరిపాలన కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆంధ్రోళ్ల వెకిలి చేష్టలు,అవమానాలు ఎదుర్కొని కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. సంక్షేమ పథకాలు అమలులో కెసిఆర్ దేశంలోనే చరిత్ర సృష్టించారని రైతు బంధు,రైతు బీమా,కళ్యాణ లక్ష్మీ కెసిఆర్ కిట్టు,కంటివెలుగు,బతుకమ్మ చీరలు,ఆసరా పింఛన్లు విద్యార్థులకు విద్యా బరోసా అందించి సంక్షేమంలో, అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని అందుకే కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికలలో విజయం నాంది కావాలని పిలుపునిచ్చారు. అయిజ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ నెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కాలనీల ప్రజలు, 20వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిలను గెలిపించాలి

### మున్సిపల్ ఎన్నికల ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గద్వాల మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

గద్వాల ఫిబ్రవరి 09( విజన్ ఆంధ్ర) గద్వాల మున్సిపాలిటీలో 12-13-26 వ వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులకి మద్దతు గా పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు,పార్టీ సీనియర్ నాయకులు సూర్య గౌడ్ గార్ల తో కలసి వార్డులలో జరిగిన కార్నర్ మీటింగులో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్,గద్వాల్ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ప్రసంగించడం జరిగింది.ఈ సందర్భంగా కారు గుర్తు కి ఓటు వేసి,వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా గద్వాల పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ



నెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు కారు గుర్తు కు ఓటు వేసి, వేయించి, భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే: నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార చివరి రోజున కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగింది. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు అభ్యర్థి నరసింహులు, 10వ వార్డు అభ్యర్థి శంకర్ నందిమొల్ల, 13వ వార్డు అభ్యర్థి కాసుల రాము గౌడ్, 17వ వార్డు అభ్యర్థి కృష్ణా నాయక్, 18వ వార్డు అభ్యర్థి మంగలి కళ్యాణి యాదగిరిలకు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిలతో కలిసి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు. ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న అపూర్వ స్పందనతో పార్టీ విజయం ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ..."చేవెళ్ల మున్సిపాలిటీ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికే మార్పును కోరుకుంటున్నారు. ఈ నెల 13న జరగనున్న కాంగ్రెస్ విజయోత్సవాల్లో పాల్గొనడానికి ప్రజలు సన్నద్ధమవుతున్నారు. రాబోయే రోజుల్లో చేవెళ్ల మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధిని గర్వంగా చెప్పుకునే పరిస్థితి తప్పక వస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి సమత వెంకటరెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పెంటయ్య, వైస్ చైర్మన్ రాములు, సీనియర్ నాయకులు బందారి శైలజ అగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రవీణ్ గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు జలీల్ ఖాన్, రాధా కృష్ణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నందిగామ రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### - అధ్యక్షులుగా సి.యాదగిరి ఏకగ్రీవం



నందిగామ:ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర న్యూస్): మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో ఆదివారం రజక సంగం నూతన కార్యవర్గని గౌరవ అధ్యక్షులు ఆర్.యాదగిరి,మాజీ అధ్యక్షులు సి.బాలరాజ్, నేతృత్వంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిల్కూరి యాదగిరి ఉపాధ్యక్షులుగా బొర్ర ఆంజనేయులు నియామకం కాగా ప్రధాన కార్యదర్శిగా సి.రాంబాబు కార్యదర్శిలుగా సి.వీరయ్య, సి.శివాజీ,సి. సిద్దులు,నలపోదారులు సి. రమేష్,సి.యాదయ్య,కోశాధికారిగా సి.చందు ను ఎన్నుకున్నారు.సభ్యులుగా యాదయ్య విశ్వనాథ్,నరసింహ,చెన్నయ్య,రవి, యాదయ్య,నాగయ్య,వినయ్,లింగం, నరసింహ ఉన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పై సమీక్ష సమావేశం...

చిలుకూరు ఫిబ్రవరి09:( విజన్ ఆంధ్ర ): మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 70% మార్కుల తోటి 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తహసిల్దార్ రెమిడాల ధ్రువ కుమార్, మండల అభివృద్ధి అధికారి గిరిబాబు లు అన్నారు, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి ఎం గురవయ్య అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంలో చిలుకూరు మండల తహసిల్దార్ రెమిడాల ధ్రువ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరిబాబు లు పాల్గొని మాట్లాడుతూ చిలుకూరు మండలాన్ని ఉత్తీర్ణత శాతంలో జిల్లాలో

టాపర్ గా నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు, ప్రతి విద్యార్థి 70% మార్కులుతో విజయం సాధించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, శివకుమారి, హనుమంతరావు, గౌసుద్దీన్, కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు...

## జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్




గద్వాల ఫిబ్రవరి 09( విజన్ ఆంధ్ర) : మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.
సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల సాధారణ పరిశీలకులు చంద్ర శేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగ రావు లతో కలిసి పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ ర్యాండమైజేషన్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ
ఈ నెల 11న జిల్లాలోని జరగనున్న ఎన్నికలో గద్వాల్,అలంపూర్,అయిజ,వడ్డేపల్లి మునిసిపాలిటీల్లో మొత్తం 187 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు.ఈ పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించేందుకు పీఓలు --189, ఏపీఓలు --189,ఓపీఓలు -- 567 మంది చొప్పున మొత్తం 945 మంది ఎన్నికల సిబ్బందిని మూడవ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించినట్లు వివరించారు. పోలింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తూ ఎన్ఐసీ సాఫ్ట్వేర్ ద్వారా ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ నాగేంద్రం,ఎన్నికల సిబ్బంది రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విశ్వాసమే రాజకీయ మూలధనం... ప్రజాసేవే పాలనా ధ్యేయం

### పేట్ బషీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో రోజువారీ ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ ప్రస్థానానికి దిక్సూచిగా భావిస్తూ, ప్రజలతో నేరుగా మమేకమై పాలనను ప్రజలకు చేరువ చేయడమే తన ప్రధాన లక్ష్యమని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ స్పష్టం చేశారు. పేట్ బషీరాబాద్లోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రోజువారీ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచారు.
ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ వ్యక్తిగత సమస్యలు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే , సమస్యల స్వభావాన్ని తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులతో తక్షణమే సమన్వయం చేసుకుని వేగంగా పరిష్కార చర్యలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చారు.
అలాగే సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలను ప్రజల నుంచి స్వీకరించిన ఎమ్మెల్యే , ప్రజా జీవితంలో ప్రజలతో నిరంతరం కలిసిమెలిసి ఉండటమే తన రాజకీయ విధానమని వెల్లడించారు. ప్రజల నమ్మకమే తనకు అసలైన రాజకీయ బలమని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ,
“ప్రజలే నా బలం... వారి నమ్మకమే నా ప్రేరణ. ప్రజలతో పాటు నడుస్తూ సేవ చేయడమే నా ధ్యేయం. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలబెట్టడమే నా రాజకీయ లక్ష్యం” అని స్పష్టం చేశారు. ఈ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, వివిధ కాలనీల వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కి తమ మద్దతు తెలిపారు.

# ఆలోచించి ఓటు వేయండి.! అయిజ అభివృద్ధికి ఓటు వేయండి!!

### అయిజ కాంగ్రెస్ అద్యర్యంలో బారీ ర్యాలీలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్

అలంపూర్ ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ కు ఓటు వేసినట్లయితే అది మురికి కాలువలో వేసినట్లే,ఎందుకంటే స్వయంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రకటించారు. మా పార్టీ అధికారంలో లేదు అని మాతో ఏ పనులు కావు అని వాళ్లే స్వయంగా అభివృద్ధి జరగదు అని చెప్పినా కూడా మనం బిఆర్ఎస్ కు ఓటు వేస్తే మన ఊరు అభివృద్ధికి దూరంగా అన్యాయమైపోతుంది.. ఆలోచించండి మిత్రులారా అని అన్నారు.
సోమవారం అయిజ మున్సిపాలిటీలో ఏఐసిసి కార్యదర్శిమాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్
అయిజ కాంగ్రెస్ పార్టీ 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో బారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి 2014 నుంచి రెండుసార్లు బిఆర్ఎస్ కి ఓటు వేసి అయిజ మున్సిపాలిటీలో అధికారం ఇచ్చారు. ఒకసారి అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసిచూపిస్తామని అన్నారు.ఒక్కసారి అధికార కాంగ్రెస్ పార్టీకి ఇచ్చి చూద్దాం, అభివృద్ధి




చేస్తాం అన్నారు. అయిజ పట్టణ అభివృద్ధికి ఓటు వేద్దామా వద్దా అని మనమే ఆలోచించుకోవాలని అన్నారు.
అయిజ పట్టణ భవిష్యత్తు కోసం మనమంతా ఆలోచించవలసిన సమయం. ఊరికి ఉపకారం చేసే విధంగా మన ఆలోచనలు ఉండాలని పట్టణ ప్రజలను కోరారు
అయిజ చిన్న పట్టణం కాస్త పెద్ద పట్టణంగా మారుతున్న సందర్భంలో అభివృద్ధి చాలా ముఖ్యం ఇక్కడకు రావలసిన విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సదుపాయాలు అన్ని ఏర్పాటు చేస్తేనే పెద్ద పట్టణంగా మారుతుంది అని అయిజ పట్టణ ప్రజలు గమనించాలని తెలిపారు.అభివృద్ధి అనేది రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేస్తుంది, అధికారంలో లేని వాళ్లకు ఓటు వేసి నష్టపోవడం కంటే అధికారంలో ఉన్న అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అయిజ పట్టణ అభివృద్ధిని కోరుకుందాం అని విన్నవించారు.చివరిగా వ్యక్తుల కంటే వ్యవస్థలు గొప్పవి, ఊరి అభివృద్ధి కోసం మనమంతా ఒక్కటై మంచి నిర్ణయం తీసుకోవలసిన సమయం, ఓటు వేసే ముందు ఒక్కసారి ఊరి అభివృద్ధి గురించి, మీ పిల్లల భవిష్యత్ ఆలోచించి నిర్ణయం తీసుకోని కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి వేయించి బారీ మేజర్టితో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మేన్ నీలి శ్రీనివాసులు,వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మేన్ బింగిదొడ్డి దొడ్డేప్ప, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,20వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు,పట్టణ ప్రజలు బారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

## నిజాంపేట్ మాజీ మేయర్ నీలా గోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



నిజాంపేట్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షల వెల్లువ వెల్లెరిసింది. ఈ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు, రాజకీయ నాయకులు, వివిధ కాలనీల ప్రజలు, స్థానిక వాసులు ఆమెను కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మేయర్‌గా తన పదవీకాలంలో నగర అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసిన నాయకురాలిగా నీలా గోపాల్ రెడ్డికి విశేష గుర్తింపు ఉంది. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేసిన ఆమె సేవలను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారు ఆమె మరింత ఉన్నత స్థాయిలో ప్రజాసేవ కొనసాగించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఆత్మీయతతో సాగింది.

### బెల్టు షాపుని సీజ్ చేసిన ఎస్సై శ్రీనివాస్..

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 09,విజన్ ఆంధ్ర: నిబంధనలు అతిక్రమించి గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ అన్నారు...నాలుగు రోజుల క్రితం కుకునూరుపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని వెలికట్ట గ్రామంలో సిద్దిపేట పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బత్తిని రామగౌడ్ అనే దుకాణ యజమానిపై కేసు నమోదు చేశారు.. అందులో భాగంగా సోమవారం ఎస్సై శ్రీనివాస్ ఆ దుకాణాన్ని పంచాయతీ కార్యదర్శితో కలిసి సీజ్ చేశారు.

## బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం: ఎంపీ నగేష్

ఆదిలాబాద్, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని పలు వార్డులలో పార్లమెంట్ సభ్యుడు గోడం నగేశ్ సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని వార్డ్ నెంబర్ 10 రామ్ నగర్ లో కౌన్సిలర్ రాంపెల్లి శ్వేత మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సమావేశంలో ఎంపీ నగేశ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈనెల 11న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్



తాటిపల్లి గంగాధర్ రావు, రాష్ట్ర నాయకులు ముస్తాపురే అశోక్, మాజీ కౌన్సిలర్ వాగ్మరే శైలేందర్, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## యావత్ కోదాడకు అర్కిటెక్చర్ డిజైన్‌తో సమగ్ర అభివృద్ధి

### - కాంగ్రెస్‌తోనే పట్టణ ప్రగతి సాధ్యం

### - ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): యావత్ కోదాడ పట్టణాన్ని ఆధునిక అర్కిటెక్చర్ డిజైన్‌తో వైభవంగా అభివృద్ధి చేస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూనం కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోదాడను సుందరంగా, సుస్థిర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. పట్టణానికి అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పార్కులు, ఆధునిక మౌలిక వసతులు అన్నింటినీ అర్కిటెక్చర్ డిజైన్‌తో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోదాడను ఒక మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.పట్టణ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో బలమైన మెజారిటీ అవసరమని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి వేగంగా జరిగిందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజలు ఈ



విషయాన్ని గమనించి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మున్సిపాలిటీకి పంపాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. వార్డు అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అభ్యర్థి తూనం కృష్ణ ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

## ఆహార దానం నుంచి విద్యా దాతగా మారిన సేవా ప్రయాణం

### ఒక్కరి సంకల్పం నుంచి 40 మంది దాతల సేవా బలగంగా ఎదుగుదల

### మొదటిసారిగా హైదరాబాద్ నాగోల్‌లో ఘనంగా యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 -- 17వ వార్షికోత్సవ వేడుకలు

నాగోల్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): సమాజంలో పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్న యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సేవా సంస్థ 17వ వార్షికోత్సవ వేడుకలను హైదరాబాద్ నగరంలోని నాగోల్ ప్రాంతంలో ఆదివారం ఘనంగా నిర్వహించింది. ఈ సేవా సంస్థను ఎస్ ఎల్ రాజేష్ 2009 జూన్ 3న విశాఖపట్నంలో ఒక్కరి సేవా సంకల్పంతో స్థాపించారు. ప్రారంభ దశలో ఆకలితో అలమటిస్తున్న వారికి ఆహార దానం చేయడం ద్వారా సేవలను ప్రారంభించిన ఈ సంస్థ, "ఆహారం ఆకలిని మాత్రమే తీరుస్తుంది... విద్య జీవితాన్ని మార్చుతుంది"అనే భావనతో పేదరికం కారణంగా విద్య మధ్యలో ఆగిపోకుండా ఉండేలా విద్యా సహాయ కార్యక్రమాల వైపు తన సేవా ప్రయాణాన్ని విస్తరించింది.

ఒక్కరి సంకల్పం నుంచి 40 మంది దాతల సేవా బలగంగా

ఒక్కరి ఆలోచనతో ప్రారంభమైన యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సంస్థ నేడు 40 మంది దాతల సహకారంతో వందలాది పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలిచిందని సంస్థ వ్యవస్థాపకులు ఎస్ ఎల్ రాజేష్ తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నంలో 51 మంది విద్యార్థులకు, హైదరాబాద్‌లో 36 మంది విద్యార్థులకు నిరంతరంగా విద్యా సహాయం అందిస్తూ వారి చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



పారదర్శకతే సంస్థ ప్రధాన బలం

సంస్థ కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత పాటించడమే తమ ప్రధాన బలమని రాజేష్ వివరించారు. దాతలందరితో కలిసి ప్రత్యేక సందేశ సమూహాన్ని ఏర్పాటు చేసి, విరాళాల రూపంలో వచ్చిన ప్రతి రూపాయి వివరాలను లెక్కలతో సహా ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని చెప్పారు. అలాగే సంస్థ పేరుతో ప్రత్యేక బ్యాంకు ఖాతాను నిర్వహిస్తూ, అందులోకి వచ్చిన నిధులన్నింటినీ అదే ఖాతా ద్వారా ఖర్చు చేసి, ఖర్చుల వివరాలను దాతలకు నిరంతరం తెలియజేస్తూ నమ్మకంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.

తెలంగాణలో తొలిసారి వార్షికోత్సవ వేడుకలు

గత 16 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వార్షికోత్సవాలను జరుపుకున్న ఈ సంస్థ, 17వ వార్షికోత్సవాన్ని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలోని నాగోల్ ప్రాంతంలో నిర్వహించడం విశేషమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎన్ ఎస్ పి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకులు సానా నారాయణ రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా సినీ రంగానికి చెందిన వస్త్ర రూపకర్త నిహారికా రెడ్డి పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా నంబర్ మాల్, వాయుం ఎనర్జీస్ సంస్థ వ్యవ స్థాపకులు కిరణ్ కుమార్, నిర్మల జ్యోతి, అలాగే ఎన్ ఎస్ పి సంస్థ సీనియర్ డైరెక్టర్ ముస్కు లింగ రెడ్డి హాజరై కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు.

**విద్యార్థులకు ప్రశంసాపత్రాలు – దాతలకు ఘన సత్కారం**

ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి వారి ప్రతిభను ప్రోత్సహించారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైన దాతలు, స్వచ్ఛంద సేవకులు, వాలంటీర్లకు నిర్వాహకులు ఘనంగా సత్కారం చేసి కృతజ్ఞతలు తెలిపారు. దాతలతో ప్రత్యక్ష భేటీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ**

వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే విద్య యొక్క ప్రాముఖ్యతను, తమ జీవితాల్లో విద్య తీసుకొచ్చిన మార్పును విద్యార్థులు ఉపన్యాసాల రూపంలో వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**విద్యే సమాజ మార్పుకు పునాది**

మొత్తంగా ఈ 17వ వార్షికోత్సవ వేడుకలు, విద్య ద్వారానే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందనే సందేశాన్ని బలంగా చాటుతూ, యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సంస్థ సేవా ప్రయాణానికి మరో కీలక మైలురాయిగా నిలిచాయి.

# దౌల్తాబాద్ లో మరిగిన నూనెతో తినుబండరాలు తయారీ

## - ప్రజల ప్రాణాలతో చెలగాటం
## - పట్టించుకోని సంబంధిత అధికారులు



నర్సాపూర్ 8 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల్ దౌల్తాబాద్ పట్టణంలో చౌకనూనెతో నిత్యం పిల్లలు తినే తినుబండరాలు ఎలాంటి అనుమతులు లేకుండా తయారీ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పని చేసుకోవడం చేతగాక ఏదో చెడు ఆలోచనతోటి నాణ్యతలేని నూనె పిండి లతోటి చిన్నపిల్లలు తినే తినుబండరాలు తయారు చేస్తూ మండల్ లోని ఇరు గ్రామాలకు తిరుగుతూ కిరాణా షాపులలో సప్లై చేస్తూ తక్కువ ధరలకే తినుబండరాలు అమ్ముతు తప్పుడు ప్రచారాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరు. అంతేకాకుండా ప్రజలకు ఈ మధ్యకాలంలో లేనిపోని రోగాలు వాపోతున్నాయి. కండ్లపస్కలు పక్షవాతము కీళ్ల నొప్పులు బీపీ షుగర్ లాంటి వ్యాధులు వ్యాపించి తీవ్ర ఇబ్బందులు నెలకొంటున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యతలేని తినుబండరాలు తయారు చేసే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్, యోగ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభం

## -అడ్మిషన్ల చివరి తేదీ 16-02-2026 మాత్రమే.

## -లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమీ కో ఆర్డినేటర్ అనంతుల సతీష్



కోదాడ, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా యోగ, ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్, ల్యాండ్ సర్వేయర్, ఎలక్ట్రిషన్ బ్యూటీషియన్ హెల్త్ కేర్ మల్టీ పర్పస్ అసిస్టెంట్, ఆఫీస్ ఆటోమేషన్ కోర్సులకు ఆకరీ గడువు ఫిబ్రవరి 16 వరకు అడ్మిషన్లు ఉన్నదని కోదాడ లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు కోర్సులు ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయబడునని పేర్కొన్నారు అడ్మిషన్లకు పది పాసైన వారందరు అడ్మిషన్లు చేసుకునే అవకాశం కలదు ఎస్ ఎస్ సి మెమో, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తీసుకొని రాగలరు అని అన్నారు. అడ్మిషన్లకు మరిన్ని వివరాలకి లక్ష్య డిస్టెన్స్ అకాడమీ (బ్రిలియంట్ స్కూల్ పక్కన నయానగర్ కోదాడ ఆఫీసులో కానీ, ఈ ఫోన్ నెంబర్లను 9542107771, 7981528312 సంప్రదించవలసినదిగా లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ కోరారు.

# నర్సాపూర్ 13వ వార్డ్‌లో జోరుగా ప్రచారం

## -నర్సాపూర్ లో కాషాయం జండా ఎగురవేస్తాం

## -బుచ్చేష్ యాదవ్





నర్సాపూర్ 8 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో 13వ వార్డులో ఆదివారం నాడు ప్రచారంలో భాగంగా కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన ఏడ ఏడిసిన గొంగడి అదనే ఉన్నట్టుగా వార్డు దుస్థితి ఏర్పడిందని అన్నారు. అంతేగాకుండా ప్రజలకు మరొకసారి గుర్తు చేయడము ఏమిటంటే టిఆర్ఎస్ కాంగ్రెస్ బూటకపు మాటలు పట్టకుండా బీజేపీ కి ఓటు వేసి అభివృద్ధి బాటలో నడుస్తామని అన్నారు. ఈ వార్డులో ఏ సమస్యలున్నా తీర్చిదిద్దామని హామీ ఇస్తున్న. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్‌తో ఎలుగుబంటి వేషం వేయించిన నూతన సర్పంచ్ బాబు రమావత్



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర); కోతుల బెడదను తప్పించేందుకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ వినూత్న ఆలోచన చేశాడు. ఎలుగుబంటి వేషం గ్రామపంచాయతీ వర్కర్ తో వేయించి గ్రామం నుంచి కోతులను తరిమికొట్టాడు. నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం, నిమ్మానాయక్ తండ గ్రామపంచాయితీ లో గ్రామ యువ సర్పంచ్ బాబు రమావత్ చేసిన ఈ ప్రయత్నం ఇప్పుడు అందర్నీ ఆకట్టుకుంటుంది. నిమ్మనాయక్ తండ గ్రామపంచాయతీ ప్రజలు రెండు మూడేండ్లుగా కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. కోతులను తరిమికొట్టేందుకు గతంలో చందాలు వేసుకుని గ్రామంలో అక్కడక్కడ బోనులు ఏర్పాటు చేశారు. ఆ బోనుల్లో ఎక్కడో కొన్ని కోతులు పడ్డాయి. కానీ పూర్తిస్థాయిలో ఈ ఇబ్బందిని రూపుమాపలేకపోయారు. ఈ నేపథ్యంలోనే కోతుల బెడదను తప్పించేందుకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ బాబు రమావత్ వినూత్న ఆలోచన చేశాడు. ఎలుగుబంటి వేషం గ్రామపంచాయతీ వర్కర్ తో వేయించి గ్రామపంచాయతీ అంత తిప్పించాడు. అలా ఎలుగుబంటి కనిపించడంతో కోతులు పరారయ్యాయి. ఇలా వినూత్న ఆలోచనతో కోతుల బెడదను తగ్గించిన యువ సర్పంచ్‌ను గ్రామస్తులు మెచ్చుకుంటున్నారు.

# నర్సాపూర్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## - 5వ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీరాజు యాదవ్



నర్సాపూర్ 8 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి లక్ష్మీరాజు యాదవ్ గారికి మద్దతుగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి సమస్యకు పరిష్కారం చూపే ప్రజాపాలననే కాంగ్రెస్ పార్టీ నమ్ముతుంది. 5వ వార్డు అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుని తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మా సంకల్పం"అని తెలిపారు. వార్డులో వీధి లైటింగ్ బలోపేతం, సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రత పెంపు, మహిళలు మరియు యువత కోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, 5వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవల్లో అంతరాయం లేకుండా చూసుకోవాలి: కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): బ్యాంకింగ్ సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ఖాతాదారులు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీ కేవైసీని అప్‌టు డేట్ ఉ ంచండి అనే అవగాహన పోస్టర్లు, ఫ్లెక్సీలను బ్యాంక్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. రాజర్షి షా మాట్లాడుతూ.. కేవైసీ అప్‌డేట్ చేయకపోతే ఖాతాలపై పరిమితులు విధించే అవకాశం ఉందన్నారు. ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు ఆధార్, పాన్, ప్రస్తుత చిరునామా వంటి వివరాలను నిర్ణీత వ్యవధిలో బ్యాంకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. కేవైసీ పేరుతో వచ్చే అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్‌పై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలను బ్యాంకు శాఖల్లో లేదా అధికారిక యాప్‌ల ద్వారా మాత్రమే అప్‌డేట్ చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని బ్యాంకు శాఖల్లో అవగాహన పోస్టర్లు ప్రదర్శించి ఖాతాదారులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాప్‌ల పేరుతో రైతులకు యూరియా తిప్పలు

## -బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి



అనంతగిరి, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ విధానం వల్ల రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. ప్రతి రైతు వద్ద స్మార్ట్ ఫోన్ ఉండదని, స్మార్ట్ ఫోన్ ఉ న్న చోట నెట్ సౌకర్యం ఉండటం లేదని ఆయన విమర్శించారు. యాప్ డౌన్లోడ్, బుకింగ్, ఓటీపీ (ఓటీపీ) ప్రక్రియలు సామాన్య రైతులకు అర్థం కాక అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా సాగు చేస్తున్న రైతులకు యూరియా కోసం చలిలో గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ చేతకానితనమేనని ఎద్దేవా చేశారు. నాన్-ఆయకట్టు ప్రాంతాల్లో యూరియా నిల్వలు మెండుగా ఉన్నాయని, కానీ సాగు ఎక్కువగా ఉ న్న ఆయకట్టు ఏరియాలో మాత్రం కొరత ఉండటం దారుణమన్నారు. బుక్ చేసుకున్న వారు కూడా యూరియా కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి యాప్ విధానాన్ని రద్దు చేయాలి. అన్ని ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల్లో (సొసైటీలో) సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి. లేనిపక్షంలో రైతుల పక్షాన తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేయబడతామని . బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. కొందరు దళారులు ప్రైవేట్ పద్ధతిలో యూరియాను విక్రయం చేస్తున్నారు అన్నారు ఒక్కొక కట్టకు 450 రూపాయలకు పైగా రైతుల వద్ద నుండి వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కొరత లేని పద్ధతిలో వారికి యూరియాను అందించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి కోరారు.

# గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు పెరుగుతున్న మద్దతు

## ఖజిపల్లి 7వ వార్డ్‌లో కౌన్సిలర్ అభ్యర్థి అప్సర్ బేగం--సమీర్‌కు ఇంటింటి ప్రచారం



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖజిపల్లి 7వ వార్డ్‌లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కౌన్సిలర్ అభ్యర్థి అప్సర్ బేగం -- సమీర్ లకు మద్దతుగా విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం కొనసాగుతోంది. స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చురుకుగా పాల్గొంటూ, ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కాలనీల్లో జరిగిన పనులను ప్రజలకు వివరిస్తూ, రాబోయే కాలంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. అభ్యర్థి అప్సర్ బేగం మాట్లాడుతూ, ఖజిపల్లి 7వ వార్డ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మరింత చేరువగా పాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, బీఆర్ఎస్‌కు ఈ వార్డ్‌లో స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తోందని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ శ్రేణుల ఉత్సాహం గడ్డపోతారం మున్సిపాలిటీలో స్పష్టంగా కనిపిస్తోంది

# అభివృద్ధి కోసం..... కౌన్సిలర్లను గెలిపించాలి

## –ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



బాన్సువాడ ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ పట్టణం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చెయ్యి గుర్తు ఓటు వేసి కౌన్సిలర్లు అందరిని గెలిపించాలని సోమవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగుస్తున్న వేళ అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన రోడ్‌షో లో ఆయన మాట్లాడుతూ. బాన్సువాడ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాల తో బాన్సువాడ మున్సిపాలిటీలోని 19 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ను గెలిపించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందని పోచారం భాస్కర్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి చేయను వారిని నమ్మి ఓటు వేయవద్దని, అలా వేస్తే ఐదు సంవత్సరాలు ఆ వాడు అభివృద్ధి కి వాళ్ళ దూరంలో ఉంటుందని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారం లో ఎన్నికల ప్రచారం లో బి.ఆర్.ఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాన్సువాడ కు విచ్చేసినప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను భాస్కర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పది సంవత్సరాల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి కోట్ల అభివృద్ధి చేసి చూపించాడని అదే మీ నియోజకవర్గాల్లో ఎందుకు చెయ్యలేదని ఎద్దేవ చేశారు. బాన్సువాడ కేటీఆర్ ఎంత భూమి అమ్మి బాన్సువాడను అభివృద్ధి చేశావని ప్రశ్నించడం తో పోచారం భాస్కర్ రెడ్డి తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉండడం తో ఆరోజు ప్రభుత్వ ఖజానా ను తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. మీరు ఎంత భూమిని అమ్మి అభివృద్ధి చేశారో మాకు చెప్పాలని సవాలు సవాల్ విసిరారు. మీరు దేనికైనా రమ్మంటే అక్కడికి వస్తా సమయము స్థలం మీరే డిసైడ్ చేయాలని భాస్కర్ రెడ్డి కేటీఆర్ కు సూచించారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 19 మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘనవిజయంతో విజయం సాధిస్తారని అయితే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కాసుల విజయమ్మ సారథ్యం లో బాన్సువాడ మున్సిపాలిటీ రూపుదిద్దుకోవడం ఖాయమని జోష్యం చెప్పారు. అనంతరం ఆగ్రో చైర్మన్ కాసుల బాలా మాట్లాడుతూ. పోచారం శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారంతో బాన్సువాడ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బాన్సువాడ 19 వార్డులోని ఓటర్లందరూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు ఏరువాల కృష్ణారెడ్డి, గురు వినయ్, ఎజాజ్, షేక్ అజీమ్, కటికే రమేష్, నరసన్న చారి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితర పాల్గొన్నారు.



# నర్సాపూర్ లో రోడ్ షో

## మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు

నర్సాపూర్ 9 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో సోమవారం నాడు నర్సాపూర్ పట్టణంలో చౌరస్తా నుండిబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఈ ఇంటి స్థలాలను లబ్ధిదారులకు ఈ నిరుపేదలకు దక్కేవరకు నేను ఎంతవరకైనా వెళ్లి ఏ పోరాటమైన చేయడానికి సిద్ధంగా ఉన్నానని వారికి ఇప్పించే వరకు ఉపేక్షించే ప్రసక్తేలేదని వారికోసం పోరాడుతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి..

## -మెదక్ జిల్లా విద్యాధికారి విజయ



కౌడిపల్లి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర ): విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మెదక్ జిల్లా విద్యాధికారి విజయ అన్నారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయిలాపూర్, కౌడిపల్లి బాలికల ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మితంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి సలహాలు సూచనలు ఇచ్చి ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని 10 జిపిఏ సాధించాలని సూచించారు. 100 శాతం ఉ త్తీర్ణత సాధించి పాఠశాలకు,మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత,అనిల్ ప్రసాద్ రెడ్డి, జగదీష్, లక్ష్మి, దీపిక, కృష్ణమూర్తి, కౌడిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓం ప్రకాష్, పీఈటి కృష్ణగౌడ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గెలిపించడం మీ బాధ్యత...

# అభివృద్ధి నా బాధ్యత...

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట ఫిబ్రవరి 09:(విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ చైర్మెన్ అభ్యర్థి వెురిశెట్టి నివేదిత లక్షాది ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 46 వ వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనదైన శైలిలో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించడంతో పాటు తాను గెలిచిన వెంటనే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రచార వేగం మరింత పుంజుకుంది. ఈ సందర్భంగా నివేదిత లక్షాది మాట్లాడుతూ గెలిపించే బాధ్యత ఓటర్లదైతే అభివృద్ధి చేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. తనపై పూర్తి నమ్మకంతో పార్టీ టికెట్ ఇచ్చినందుకు పార్టీ నాయకులకి కృతజ్ఞతలు తెలియజేశారు.గెలిచిన వెంటనే సూర్యాపేట మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసి మంచి పేరు తీసుకొస్తానని తెలియజేశారు.



# వేములవాడ మున్సిపల్ 17 వార్డులో ప్రచారంలో భాగంగా



వేములవాడ టౌన్ ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : వేములవాడ మున్సిపల్ ఎన్నికల లో భాగంగా వేములవాడ పట్టణంలోని 17 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అక్కి గణేష్ గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది..

# చేవెళ్ల మున్సిపల్ 11వ వార్డులో బీఆర్ఎస్ జోరు

## - ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ అభ్యర్థి ఎండీ జాహెద్‌కు అనూహ్య స్పందన

చేవెళ్ల,ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపాలిటీ 11వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఎండీ జాహెద్ సోమవారం జోరుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఓటర్ల నుంచి అనూహ్య స్పందన లభించింది. ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎండీ జాహెద్, వార్డులో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా పేదలు, మైనారిటీలు, యువత, మహిళల సంక్షేమానికి తాను కౌన్సిలర్‌గా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రచారంలో భాగంగా పలువురు స్థానికులు ఎండీ జాహెద్‌కు తమ మద్దతును ప్రకటించగా, బీఆర్ఎస్ విజయాన్ని ఖాయం చేయాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలకు ప్రత్యక్ష వేదికగా ప్రజావాణి

## గాజులరామారం, జీడిమెట్ల సర్కిళ్లలో ఫిర్యాదుల స్వీకరణ



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్రా): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం గాజులరామారం సర్కిల్--57, జీడిమెట్ల సర్కిల్--55 (కుత్బుల్లాపూర్ జోన్) కార్యాలయాలలో సజావుగా నిర్వహించారు. గాజులరామారం సర్కిల్--57లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మొత్తం 5 దరఖాస్తులు అందాయి. వీటిలో ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించినవి 3, శానిటేషన్ (ఎస్‌డబ్ల్యూఎం) విభాగానికి 1, యూబీడీ విభాగానికి 1గా నమోదయ్యాయి. అందిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించి, సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా, కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్--55 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 2 దరఖాస్తులు అందగా, అవన్నీ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన సమస్యలుగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఫిర్యాదులపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజావాణి సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వ పరంగా పరిష్కారం చూపేందుకు ప్రజావాణి ముఖ్యమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపుతామని తెలిపారు.

# చీకోడ్ గ్రామంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పరిశీలన



విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో సోమవారం రోజున సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా అధికారుల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఎంపీవోతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటి సరఫరా) మేడం గ్రామంలోని తాగునీటి వనరులు, బోర్లు, మోటార్లు, పైపులైన్ల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆస రంజిత్ కుమార్, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి బాలకిషన్ పాల్గొన్నారు. రాబోయే వేసవికాలంలో గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామంలో ఎక్కడైనా నీటి సమస్యలు ఉన్నట్లయితే వెంటనే గుర్తించి పరిష్కరించాలని, పనిచేయని బోర్లు, మోటార్లను మరమ్మతు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గ్రామ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా సమన్వయంతో పనిచేయాలని పాలకవర్గం అధికారులను కోరింది. ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని, వేసవిలో నీటి ఎద్దడిని నివారించడంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ కీలకంగా ఉంటుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గుండాలమిట్టలో ఘర్షణ మహిళపై కత్తితో దాడి

గరిడేపల్లి, ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని గుండాలమిట్టలో సోమవారం రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ తీవ్ర హింసకు దారితీసింది. ఆవేశంలో ఒక మహిళ మరో మహిళపై కత్తితో దాడి చేయడంతో బాధితురాలు తీవ్రంగా గాయపడింది.

స్థానికుల కథనం ప్రకారం:

గుండాలమిట్ట గ్రామానికి చెందిన కానుగు సైదులు భార్య మాధవి (30) మరియు అదే గ్రామానికి చెందిన కానుగు బక్కమ్మ 55 భర్త సైదులు ( లేటు)కుటుంబాల మధ్య కొంతకాలంగా విభేదాలు ఉన్నాయి. ఈ క్రమంలో సోమవారం ఇరు వర్గాల మధ్య మాటా మాటా పెరిగి గొడవ మొదలైంది. గొడవ తీవ్రం కావడంతో మాధవి తన వద్ద ఉన్న కత్తితో బక్కమ్మపై దాడికి తెగబడింది.

ఆసుపత్రిలో చికిత్స:

ఈ దాడిలో బక్కమ్మకు తీవ్ర రక్తస్రావం కావడంతో గమనించిన స్థానికులు, బంధువులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రురాలిని తక్షణమే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో గుండాలమిట్టలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

## నిజాంపేట్ సర్కిల్-బాచుపల్లి మున్సిపల్ కార్మికులతో సిఐటియు గేట్ మీటింగ్

బాచుపల్లి, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర) : ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి మున్సిపల్ కార్మికులతో సిఐటియు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా భారతదేశాన్ని మార్చాలనే దిశగా విధానాలు అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. కార్మికుల వీరోచిత పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,



వాటి స్థానంలో 2019--2020 సంవత్సరాల్లో 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. కార్మిక వర్గం నిరంతర పోరాటాల ఫలితంగా ఇప్పటివరకు లేబర్ కోడ్ల అమలును అడ్డుకోగలిగామని, కానీ తాజాగా మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల సులభతర వ్యాపారానికి ద్వారాలు తెరిచేలా లేబర్ కోడ్ల అమలుకు 2025 నవంబర్ 21న నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. 2025 శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిసే సమయంలో హడావుడిగా ఈ నోటిఫికేషన్ జారీ చేయడం కార్మిక వ్యతిరేక ధోరణికి నిదర్శనమన్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచి, విబిజి--రామ్ జీ స్కీమ్ పేరుతో రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని, విద్యుత్ సవరణ బిల్లు--2025, విత్తన సవరణ చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి విధానాలతో శ్రమజీవులపై దాడి జరుగుతోందని ఆరోపించారు. 4 లేబర్ కోడ్ల అమలుతో దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా సంఘటిత, అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో బాచుపల్లి మండలంలోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు, ప్రజా సంఘాలు ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు అందించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నాగభూషణ్, సిఐటియు బాచుపల్లి మండల కమిటీ సభ్యులు ఎల్లమ్మ, నరసింహ, అంజి, పోచమ్మ, పెంటమ్మ, లక్ష్మి, బిక్షపతి తదితర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎల్వి గ్రామంలో ఎంపీడీఓ పర్యటన; ఇందిరమ్మ ఇళ్లు, నర్సరీ పనుల పరిశీలన.

తానూర్, ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర): మండలంలోని ఎల్వి గ్రామాన్ని సోమవారం ఎంపీడీఓ శ్రీధర్ సందర్శించారు,ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని ఆయన సమీక్షించారు, అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, నర్సరీ మరియు ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌ను కూడా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు పాల్గొని పనుల వివరాలను ఎంపీడీఓకు వివరించారు.

## నేరేడుచర్ల 13వ వార్డులో హోరెత్తిన బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

గరిడేపల్లి ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర : నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శించి, కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ జయబాబు పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు, పట్టణ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రచారంలో పాల్గొన్న ముఖ్యులు:

- బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పెండెం వీరయ్య గౌడ్
- నాయకుడు మన్సూర్ అలీ ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ పోలీసుల విస్తృత తనిఖీలు

మందమర్రి,ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో

మండలంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. పరిస్థితుల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానితులను విచారించారు. ఎన్నికల్లో ప్రలోభాలకు తావులేకుండా పోలీస్ యంత్రాంగం తనిఖీలు చేస్తున్నామని ఏసిపి తెలిపారు.

# అవినీతిరహిత మున్సిపల్ కార్పొరేషన్‌ను తీర్చిదిద్దడమే నా బాధ్యత

## 60 డివిజన్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి రహిత ఇందూరుగా ప్రజలు ప్రజలు మార్చుకోండి



నిజామాబాద్ ఫిబ్రవరి 09:(విజన్ ఆంధ్ర) మన ఇందూరు.. మన మేయర్ నినాదంతో ప్రచారంలో ముందుకు వెళ్తున్న భారతీయ జనతా పార్టీ నీ ఈనెల 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇందూరు ప్రజలు బిజెపి పార్టీకి మద్దతు పలికి ఓటు వేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. అలాగే అవినీతి రహిత నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను తీర్చిదిద్దడమే నా ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. 60 డివిజన్లలో భాజపా పార్టీ నుండి కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న తమ అభ్యర్థులను ఇందూరు ప్రజలు తమ ఓటు అనే ఆయుధం ద్వారా కమలం పువ్వుకు ఓటు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే గారు కోరారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అప్పటి ఎమ్మెల్యే కమిషన్లు కాంట్రాక్టర్లతో రియల్ ఎస్టేట్ ముసుగులో అర్బన్ నియోజకవర్గం లోని వేలాది కోట్ల రూపాయలు విలువచేసే భూములను అప్పటి ఎమ్మెల్యే తన అనుచరులు కబ్జా చేసి అక్రమ సంపాదన ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు. ఇక రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తప్ప మిగతా ఏవీ కూడా చేయలేని అసమర్థత 420 ప్రభుత్వమని విమర్శించారు. అలాగే 400 హామీలతో రాష్ట్రాన్ని మార్పు దశగా తీసుకువెళ్తామంటూ ఎన్నికల ముందు ప్రగల్ బాలు పలికిన కాంగ్రెస్ సర్కార్ ఎలాంటి మార్పు చేయగానే అసమర్థత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అందుకే ఈ 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ స్థాయిలో బిజెపి అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేద్దామని ఇందులో ఏమాత్రం అతిశయోక్తి లేదన్నారు.

## మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

### - గామ అభివృద్ధి నా లక్ష్యం - సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తలారి అవినాష్ కుమార్



అందోల్ /మెదక్ ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర ): అల్లాదుర్గం మండలంలోని బొడ్మట్ పల్లి గ్రామంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తలారి అవినాష్ కుమార్ మహిళా సంఘం నూతన భవనం కొరకు భూమి పూజను సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశానుసారం

భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు.బొడ్మట్ పల్లి గ్రామ ప్రజల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ అవినాష్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు శంకరప్ప,ఉప సర్పంచ్ నాగభూషణం,సిసి పంచాయతీరాజ్ ఏఈ వెంకట్,ఏపియం గోపాల్,పంచాయతీ కార్యదర్శి మౌనిక,వార్డు సభ్యులు నర్సింలు,రవి,శంకర్,పెంటయ్య,నాయకులు నాగప్ప,విట్టల్,ప్రమోద్,రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో వెల్డింగ్ ఉద్యోగ అవకాశాలు – అవగాహన సదస్సు

కడప, ఫిబ్రవరి 09: (విజన్ ఆంధ్ర) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ), ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఓంక్యాప్) మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) సంయుక్తంగా రాయలసీమ ప్రాంతం లోని నిరుద్యోగ యువత కోసం, ఇతర దేశాల్లో వెల్డింగ్ మరియు నిర్మాణ రంగం నందు ఉద్యోగ అవకాశాలు మీద అవగాహన సదస్సు ను ఈ నెల 12 న గురువారం రోజున ఉదయం 10.30 గంటలకు పులివెందుల లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్(న్యాక్) నందు నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఉపాధి అధికారి సురేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.వెల్డింగ్ మరియు నిర్మాణ రంగం నందు విదేశాల్లో శిక్షణ ఇచ్చే సాఫ్కో ఇండస్ట్రియల్ ట్రైనింగ్ మరియు అసెస్మెంట్ వారి ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించ బడునని తెలిపారు.

ఈ కార్యక్రమానికి 10వ తరగతి/ఐటీఐ/డిప్లొమా/ఇంజనీరింగ్ చదివి 19 సం॥ నుండి 45 సం॥ వయస్సు గల అభ్యర్థులు హాజరు అయ్యి సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇతర వివరాలకు నాక్ బిల్డింగ్, పులివెందుల నందు లేదా 9000517637, 9701271158 ను సంప్రదించగలరని ఆ ప్రకటన లో తెలిపారు.

# మైక్రోబయాలజీ గోల్డ్ మెడలిస్ట్‌కు అండగా నిలిచిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

## లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ద్వారా రూ.1.30 లక్షల ఆర్థిక సహాయం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): మైక్రోబయాలజీ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించిన పేద విద్యార్థి శ్రీపతి ఉదయ్ కుమార్‌కు ఉన్నత విద్యలో ఆర్థిక అడ్డంకులు తొలగించడంలో బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కీలక పాత్ర పోషించారు.

ఉదయ్ కుమార్‌కు ఆస్ట్రేలియాలోని ప్రతిష్టాత్మక ఆర్ ఎం ఐ టి యూనివర్సిటీలో మైక్రోబయాలజీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకునే అరుదైన అవకాశం లభించినప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు ఆటంకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో విద్యార్థి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని ఆర్థిక సహాయం కోసం ఆశ్రయించగా, ఆయన వెంటనే స్పందించి లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సభ్యుల దృష్టికి విషయం తీసుకెళ్లారు.

ఎమ్మెల్యే సిఫారసుకు సానుకూలంగా స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు, సోమవారం ఉదయం రూ.1,30,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే



చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ, తాను సిఫారసు చేసిన కేవలం మూడు రోజుల్లోనే విద్యార్థికి అండగా నిలవడానికి లయన్స్ క్లబ్ ముందుకు రావడం అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇలాంటి సహాయం అందించాలని లయన్స్ క్లబ్ సభ్యులను కోరారు. నియోజకవర్గంలోని పేద విద్యార్థులు వైద్య, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యను పూర్తిచేసుకునేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు ఆంజనేయులు, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ విజయ్ కుమార్ శెట్టి, సీనియర్ సభ్యులు చల్లా శ్రీనివాస రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోలా వెంకటేష్, ముదిరాజ్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు గౌడ్, బాలరాజు, ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించిన సర్పంచ్ ఆనందం

అందోల్ /మెదక్ ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలం టీ.లింగంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను సోమవారం సర్పంచ్ ఆనందం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు,అధ్యక్షులు జైపాల్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ధరం సింగ్,ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ రావు,యూత్ అధ్యక్షులు చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ రావు,సుభాష్ రావు,శాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు కొమరం చిరంజీవి మృతి.... సంతాపం తెలిపిన సిపిఎం నాయకులు



పినపాక, ఫిబ్రవరి09(విజన్ఆంధ్ర):పినపాక మండలం బోటిగూడెం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కొమరం చిరంజీవి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలియగానే సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ నిమ్మల వెంకన్న ఆధ్వర్యంలో మృతదేహానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, కార్యదర్శి వర్గ సభ్యులు మడివి రమేష్, కల్తీ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సర్పంచ్ కామ్రేడ్ నూప బాపనమ్మ, మండల కమిటీ సభ్యులు మడివి జోగయ్య, పూస పెద నరసింహారావు తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

### రంజాన్ మాసం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష



నిజామాబాద్, ఫిబ్రవరి 09 : (విజన్ ఆంధ్ర )రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. తన ఛాంబర్ లో సోమవారం జిల్లా అధికారులతో సమావేశమై, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలని, వీధి దీపాల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య శిబిరాలు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్, ఫిబ్రవరి 09 :( విజన్ ఆంధ్ర ) మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్, సీ.సీ టీవీలు ఏర్పాటు చేయాలని, ఒక్క సెకను కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నారు. బీ.ఎల్.ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు సమాచార వివరాలతో కూడిన స్లిప్పులను వంద శాతం పంపిణీ చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు.

అనంతరం కలెక్టర్ మామిడిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎంతో అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని మూడవ తరగతి గదిని కలెక్టర్ సందర్శించి, విద్యార్థులకు ఆంగ్లం సబ్జెక్టుపై కొద్దిసేపు బోధించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థులు సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లను కలెక్టర్ స్వయంగా చిన్నారులకు పంచిపెట్టారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, స్థానిక అధికారులు ఉన్నారు.

# కాంగ్రెస్, భాజపా అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో విఫలం

**రెండున్నర సంవత్సరాల కాలంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయని నువ్వు మాట్లాడే హక్కులేదు.. నీ చేతగానితనంతో నగరం అభివృద్ధికి నోచుకోలేక .. అంధకారంలోకి వెళ్ళింది.**

**నిజామాబాద్ మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల**

నిజామాబాద్ ఫిబ్రవరి 09:(విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లినిజామాబాద్ మాజీ అర్బన్ శాసనసభ్యులు గణేష్ బిగాల మాట్లాడుతూ...

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గత 15, 20 రోజులుగా ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి మేము చేసిన అభివృద్ధికి ఓటు వేయండి అని,

రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ బిజెపి నాయకులు నగర అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారు. వారికి ఎలా ఓటు వేస్తారు ఒక సారి ఆలోచించండి...

కళ్యాణ లక్ష్మి ద్వారా రూ.50వేల నుంచి లక్ష 1,16 వేల చెక్కులు 25 వేల మందికి అర్బన్ లో అందజేయడం జరిగింది.



నా సొంత డబ్బులతో కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కలతో పాటు వధూవరులకు అన్నగా నేను బట్టలు పెట్టడం జరిగింది .. మరి ప్రస్తుత అర్బన్ ఎమ్మెల్యే కు 10 బట్టల దుకాణాలు ఉన్నాయి ఎవరికైనా బట్టలు పెట్టాడా పెట్టలేదు ఎందుకు...

నీ ట్రస్టు ద్వారా నగర అభివృద్ధి చేస్తానని చెప్పావు... ఇప్పుడు ఎందుకు చేయడం లేదు...వ్యాపారాలు చేసుకోవడానికే ఎమ్మెల్యే అయ్యావా.....

50 ఏళ్ల చరిత్రను తిరగరాసి బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కెసిఆర్ ఇచ్చిన నిధులతో 60 నుంచి 70 కార్యాలయం ఒకే వేదికపై ఒడేవిధంగా నూతన కలెక్టరేట్ ను నిర్మించడం జరిగింది.

రూ. 2000 ఇస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాని కంటే రూ.4000 రూపాయలు పెన్షన్ ఇస్తానని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తారా ప్రజలు ఆలోచించాలి..ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తానని చెప్పి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది..

నిజామాబాద్ నగరం చీకటిమయం అయింది.

మేము పెట్టిన చెట్లకు నీళ్ల పోయండి. మేము వేసిన రోడ్లను గుంతలకు మరమ్మతులు చేయండి. మేము వేసిన పోల్స్ కి బల్బులు అమర్చండి. అంతకంటే మీరు చేసే పని ఏమీ లేదు.. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేయడం జరిగింది. మోడ్రన్ స్మశాన వాటికలు నిర్మించడం జరిగింది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు.

ఆలయాలకు చెందాలకే అంకితం అయ్యారు.. కానీ మేము బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సాయిబాబా ఆలయం, పెద్దమ్మ గుడి, మార్కండేయ గుడి ఆలయాలు కట్టించి మా సొంత గ్రామంలో విఠలేశ్వర గుడి, పాఠశాల కట్టించారు ఘనత మాది.ప్రజలందరూ బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలి..

ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ దండు నీతు కిరణ్,నగర అధ్యక్షుడు సిర్ప రాజు ,మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజాత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, జగత్ రెడ్డి, డాక్టర్ రుషిత తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై పేట్ బషీరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

## స్పెషల్ డ్రైవ్‌లో 10 బైకులు, ఒక ఆటోపై చలాన్లు - - నిబంధనలపై అవగాహన, ప్రమాణం చేయించిన పోలీసులు

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్ రూట్ డ్రైవింగ్‌ను నియంత్రించే లక్ష్యంతో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇన్స్పెక్టర్ విజయవర్ధన్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన రాంగ్ రూట్ స్పెషల్ డ్రైవ్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు చేపట్టారు.

ఈ డ్రైవ్‌లో భాగంగా రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న 10 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను గుర్తించి చలాన్లు విధించారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం, ప్రజలకు కలిగే ఇబ్బందులపై పోలీసులు వాహనదారులకు స్పష్టంగా అవగాహన కల్పించారు.

అంతేకాకుండా, భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని సంబంధిత వాహనదారులచే ప్రమాణం చేయించారు.



ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రజల భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతుందని, ఇటువంటి ఉల్లంఘనలపై ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు

45 నిమిషాల్లో తప్పిపోయిన

# బాలిక ఆచూకీ గుర్తింపు

## పెట్రోల్ మొబైల్ సిబ్బంది అప్రమత్తతతో బాలిక సురక్షితంగా తల్లి చెంతకు

దుండిగల్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): తప్పిపోయిన ఎనిమిదేళ్ల బాలికను క్షేమంగా గుర్తించి తల్లి చెంతకు చేర్చిన ఘటనలో దుండిగల్ పోలీసులు అప్రమత్తతతో పాటు మానవీయ కోణంలో వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు.

దుండిగల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్‌కు చెందిన మంజు దేవి కుటుంబంతో కలిసి ప్రస్తుతం గండిమైసమ్మ వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆమె కుమార్తె (8) సోమవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో కాలనీలో ఆడుకుంటూ వెళ్లి అకస్మాత్తుగా కనిపించకుండా పోయింది.

కుటుంబ సభ్యులు, స్థానికులు సమీప ప్రాంతాల్లో విస్తృతంగా వెతికినా బాలిక ఆచూకీ లభించకపోవడంతో ఆందోళన చెందిన తల్లి మధ్యాహ్నం 3 గంటల సమయంలో డయల్--100 ద్వారా దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన దుండిగల్ పోలీస్ స్టేషన్ పెట్రోల్ మొబైల్--1 సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. సిబ్బంది అప్రమత్తతతో పాటు స్థానికుల సహకారంతో కేవలం 45 నిమిషాల వ్యవధిలోనే బాలికను గుర్తించి సురక్షితంగా తల్లి చెంతకు అప్పగించారు.

తమ కుమార్తెను క్షేమంగా అప్పగించడంతో బాలిక తల్లి మంజు దేవి ఆనందం వ్యక్తం చేస్తూ దుండిగల్ పోలీసుల వేగవంతమైన స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారని స్థానికులు ప్రశంసించారు.

# 14వ వార్డు అభివృద్ధే ధ్యేయం

## - చేవెళ్ల మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తలారి యాదయ్య

చేవెళ్ల,ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మున్సిపాలిటీ 14వ వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తలారి యాదయ్య స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి యాదయ్య మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే కౌన్సిలర్‌గా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# అంగరంగ వైభవంగా మల్లన్న స్వామి జాతర



## దుండిగల్ డిపోచంపల్లిలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్ డిపోచంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మల్లన్న స్వామి జాతర మహోత్సవాలు భక్తుల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ జాతర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ప్రత్యేకంగా పాల్గొని మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే మల్లన్న స్వామి జాతరలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ తరహా సంప్రదాయ పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సాంస్కృతిక విలువలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, నాయకులు రాజశేఖర్ యాదవ్, సుదర్శన్, యూత్ నాయకులు విష్ణు యాదవ్, శ్రీకాంత్ యాదవ్, గణేష్, రాజు, శ్రీధర్, అభి, భాను, మహేష్ యాదవ్, కుమ్మరి మహేష్, శ్రీకాంత్, నవీన్ యాదవ్‌తో పాటు స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భోస్లే మోహన్ రావు పటేల్




తానూర్, ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర): తానూర్ మండలంలోని ఉమ్రీ (కె) గ్రామ సర్పంచ్ పొలే మారుతి పటేల్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు, ఈ విషయం తెలుసుకున్న మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ సోమవారం ఆ గ్రామాన్ని సందర్శించారు, మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ కష్టసమయంలో కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని కోరారు, ఈ పరామర్శలో పలువురు స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ నాయకత్వమే దేశ పురోగతికి మార్గం

## - 12వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తా : మనీషా అనంత్ రెడ్డి

చేవెళ్ల,ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): ప్రధాని మోదీ నాయకత్వమే దేశ పురోగతికి మార్గమని,

దేశ సమగ్రత, అభివృద్ధి లక్ష్యాలు సాధ్యమవ్వాలంటే మోదీ నాయకత్వం తప్పనిసరిగా అవసరమని చేవెళ్ల మున్సిపాలిటీ 12వ వార్డు బిజెపి అభ్యర్థి దేవర (అత్తెల్లి) మనీషా అనంత్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం హౌసింగ్ బోర్డు, మల్కాపూర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలిశారు. కమలం పువ్వుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో భాగంగా 12వ వార్డులో ఇస్త్రీ షాపులో వినూత్నంగా బట్టలు ఇస్త్రీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తూ.. ప్రజలతో నేరుగా మాట్లాడిన ఆమె, వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తాగు గునీటి కొరత, అండర్ డ్రైనేజీ సమస్యలు, దెబ్బతిన్న రహదారులు, వీధి దీపాల కొరత వంటి అంశాలపై



ప్రజలు వ్యక్తం చేసిన ఆవేదనను గుర్తించారు. హౌసింగ్ బోర్డు మల్కాపూర్ ప్రాంతంలో త్రాగునీటి సమస్య అత్యంత తీవ్రంగా ఉందని, ఎన్నికల్లో గెలిచిన వెంటనే దీనికి శాశ్వత పరిష్కారం చూపుతానని ఆమె హామీ ఇచ్చారు. అవసరమైతే తన సొంత నిధులను కూడా వినియోగించేందుకు వెనుకాడబోనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. పీఎం కిసాన్ యోజన ద్వారా రైతులకు పెట్టుబడి సాయం, ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు వైద్య భద్రత, ఉచిత సన్నబియ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. తాను గెలిచినట్లయితే 12వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతం, వీధి దీపాల ఏర్పాటు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని చెప్పారు. ఇంటింటి ప్రచారంలో ఆమెకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ప్రశ్నించే గొంతుక మున్సిపల్ పాలకవర్గంలో ఉండాల్సిందేనని పలువురు ఓటర్లు అభిప్రాయపడ్డారు. గత ఎన్నో ఏళ్లుగా చేవెళ్ల ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తీరు తమను ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన 70 మద్యం బాటిళ్లు స్వాధీనం

**విశ్వసనీయ సమాచారం మేరకు ఇంట్లో తనిఖీలు.**

**ఎఫ్ ఎస్ టి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ లో ఇంటి యజమానిపై కేసు.**

**స్వాధీనం చేసుకున్న మద్యం విలువ దాదాపు రూ 7,699/-**

**- వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09,( విజన్ ఆంధ్ర ) గత రాత్రి ఆదిలాబాద్ పట్టణంలోని కొత్తకుమ్మరివాడ కాలనీలో జిల్లా పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు రామిలి పోశెట్టి ఇంటి నందు ఎఫ్ ఎస్ టి బృందం మరియు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసుల సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా, ఇతని ఇంట్లో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మద్యం నిల్వ ఉండగా 70 క్వార్టర్ బాటిల్స్ లభ్యమైనట్లు, వాటి విలువ 7,699/- గా ఉన్నట్లు, వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. ఎఫ్ ఎస్ టి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లా పోలీసులు నిరంతరం చెక్పోస్టో ఏర్పాటుచేసి, మల్టీ బృందాలతో సైతం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నందు మద్యం బాటిలు, బహుమతులు నిలువ ఉంచినట్లయితే ఇంటి యజమానులపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు.

ఐ లవ్ ఆదిలాబాద్ నుండి మావల పోలీస్ స్టేషన్ వరకు

# ట్రాఫిక్ ఆంక్షలు




**- మావల సీఐ కర్రె స్వామి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని టీటీడీసీ కేంద్రం నందు ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ ఉన్నందున పట్టణంలోని ఐలవ్ ఆదిలాబాద్ నుండి మావల పోలీస్ స్టేషన్ వరకు ఉన్న రోడ్డుపై ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నట్లు మావల సీఐ కర్రె స్వామి తెలిపారు. ఫిబ్రవరి 10 న ఎన్నికలలో డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ రోజున ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు, ఫిబ్రవరి 11 న పోలింగ్ పూర్తయిన తర్వాత సాయంత్రం 6 నుంచి ఉదయం వరకు, ఫిబ్రవరి 13 న కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం ఉన్నందున ఉదయం 8 నుంచి సాయంత్రం ప్రక్రియ పూర్తి అయ్యే వరకు సామాన్య ప్రజలకు అనుమతులు లేవని, ప్రజలందరూ పట్టణంలోని అంతర్గత రోడ్లను వినియోగించుకోవాలని సూచించారు. కె ఆర్ కె కాలనీవాసులు తిరుమల పెట్రోల్ బంక్ మీదుగా ఉన్న దారి ని వాడుకోవాలని తెలియజేశారు. హ్యాండీక్యాప్ కాలనీ, ఆర్ఆర్ నగర్ వాసులు సరస్వతీ నగర్, సేవాదాస్ స్కూల్ మీదుగా ఉన్న దారులను వాడుకోవాలని సూచించారు. పోలీసు సూచించినటువంటి నియమాలను పాటించి ప్రజలు సహకరించాలని తెలిపారు.

# ఆల్ డిస్ట్రిక్ట్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో హోలీ స్పిరిట్ స్కూల్ విద్యార్థుల సత్తా

**శరణ్యకు ప్రథమ స్థానం, ఎలీషా మెర్సీకి ద్వితీయ స్థానం -- పాఠశాలకు గర్వకారణం**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): డీయూ స్పోర్ట్స్ అకాడమీ, ఇండియా (డ్రాగన్ కుంగ్-ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ) ఆధ్వర్యంలో మేరా యువ భారత్, రంగారెడ్డి--తెలంగాణ నిర్వహించిన ఆల్ డిస్ట్రిక్ట్ లెవల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో హోలీ స్పిరిట్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి ఘన విజయాలు సాధించారు.

ఈ ఛాంపియన్‌షిప్‌లో 7వ తరగతి విద్యార్థిని శరణ్య ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా, 2వ తరగతి విద్యార్థిని ఎలీషా మెర్సీ ద్వితీయ స్థానం సాధించి రజత పతకంతో మెరిశారు. తక్కువ వయస్సులోనే ఉన్నత స్థాయి పోటీల్లో విజయం సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ పోటీలను మేరా యువ భారత్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించగా, కార్యక్రమ నిర్వహణలో మాస్టర్ ఉదయ్ సార్ కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా అంతర్జాతీయ క్రీడాకారుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, బంగారు పతక విజేత అయిన మాస్టర్ ఏ. నాగరాజు శిక్షణ, మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ ఘన విజయాలు సాధించడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఈ సందర్భంగా హోలీ స్పిరిట్ స్కూల్




కరస్పాండెంట్ సిస్టర్ సుశీలా , ప్రిన్సిపాల్ సిస్టర్ అంకిల్లా విజేతలను హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల క్రమశిక్షణ, కఠిన సాధన, గురువుల మార్గనిర్దేశం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. ఈ విజయాలతో హోలీ స్పిరిట్ స్కూల్ క్రీడారంగంలో మరోసారి తన ప్రతిభను నిరూపించుకుంది.

# అమ్మమ్మ.. చేతి గుర్తుకు ఓటేసి నన్ను ఆశీర్వదించు...

**- అభివృద్ధి బాటలో ముందుకెళ్తా: కౌన్సిలర్ అభ్యర్థి మద్దెల శ్రీనివాస్**

**- ఇంటింటి ప్రచారంతో 14వ వార్డులో గెలుపు ధీమా**

చేవెళ్ల,ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ 14వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి మద్దెల శ్రీనివాస్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచే వార్డులోని కాలనీలు, తిరుగుతూ.. ఓటర్లను ప్రత్యక్షంగా కలిసిన ఆయన ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ప్రచారంలో భాగంగా వార్డులోని వృద్ధురాలైన అమ్మమ్మను కలిసిన మద్దెల శ్రీనివాస్ "అమ్మమ్మ చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించు.. నీ ఆశీర్వాదంతో గెలిచి మన వార్డును అభివృద్ధి చేస్తా అంటూ వినమ్రంగా ఓటు అభ్యర్థించారు. అమ్మమ్మ ఆశీర్వాదం తనకు గెలుపు బలమని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఆయన గతంలో చేసిన సేవలను గుర్తుచేస్తూ.. రాబోయే రోజుల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దగ్గర నుంచి తెలుసుకొని పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకుపోతున్నదని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల లోపు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. మున్సిపల్‌లో గెలిస్తే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. టీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని, వారి మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని ఓటర్లను కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తనకు ప్రజల ఓటే బలమని పేర్కొన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానన్న ధీమాను మద్దెల శ్రీనివాస్ వ్యక్తం చేశారు.

# పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 9 : 2-వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు- 2026 ప్రక్రియలో భాగంగా సోమవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సంబంధించి మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మెడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల లో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ స్టేట్ ఎలక్షన్ నియమావళితో మంగళవారం రోజు అనగా 10 వ తేదీన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చెయ్యాలని తెలిపారు. పోలింగ్, పోలీస్ సిబ్బందికి మధ్యాహ్న భోజనం ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని తెలిపారు.పోలింగ్ రోజున మొత్తం 40 పోలింగ్ స్టేషన్ లలో సహవుగ జరిగేలా ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు.రిసెప్షన్ ప్రక్రియ పూర్తి కాగానే బ్యాలెట్ బ్యాక్ లు స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సీల్ వేసాక 24/7 గట్టి బందోబస్తు కల్పించాలని



పోలీస్ అధికారులను ఆదేశించారు.13 వ తేదీన కౌంటింగ్ కి సంబంధించి 12 వ తేదీ రోజు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ గూర్చి పలు సూచనలు చేశారు. కౌంటింగ్ సిబ్బందికి ఎలాంటి ప్రశ్నలు తలెత్తిన వారి కరదీపికలోని అంశాల ప్రకారం నివృత్తి చెయ్యాలని తెలిపారు.ఈ ఎన్నికలు సజావుగా జరిగేలా మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఏసిపి సదానందం, తహసీల్దార్ లక్ష్మా రెడ్డి తదితరులు ఉన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ ఓనర్, డ్రైవర్ పై కేసు నమోదు

మెట్ పల్లి/ ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 09 ( విజన్ ఆంధ్ర ) : మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ భూక్య వంశీ, లారీ ఓనర్ ఇస్లావత్ శంకర్ లపై కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై జి.నవీన్ కుమార్ తెలిపారు.

ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం...వేంపల్లి గ్రామ శివారులోని గోదావరి నది నుండి ఇసుకను లారీ నెంబర్ టిఎస్ 06 యుసి 6588 ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా, సోమవారం ఉదయం ఇబ్రహీంపట్నం గ్రామంలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద లారీని పట్టుకున్నట్లుగా ఇబ్రహీంపట్నం జిపివో సుంకం తిరుపతి ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు. మండలంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి.నవీన్ కుమార్ హెచ్చరించారు.

# భూసేకరణపై నిరాధార ఆరోపణలు : గైని బాయి ఖండన

**- పూర్తి విచారణ అనంతరం పరిహారం చెల్లించారని స్పష్టం**

జహీరాబాద్ ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): ఝరాసంగం మండలంలోని చీలేపల్లి గ్రామానికి చెందిన గైని బాయి తమ భూమి నిమ్జ్ పరిధిలోకి వెళ్లడంతో ప్రభుత్వం నిర్ణయించిన విధంగా పూర్తి విచారణ అనంతరం పరిహారం చెల్లించిందని తెలిపారు. అయితే చీలేపల్లి తాండకు చెందిన శాంతి భాయ్ భర్త పూల్ సింగ్ ఎటువంటి ఆధారాలు లేకుండా తమ భూమికి ఇతరులకు పరిహారం చెల్లించారని అసత్య ఆరోపణలు చేస్తూ, పత్రికల్లో వార్తలు ప్రచురింపజేస్తున్నారని గైని బాయి ఆరోపించారు. సర్వే నెంబర్ 151లో శాంతి బాయి కి ఎటువంటి భూమి లేదని, ఈ విషయాన్ని 12 మార్చి 2025న ఝరాసంగం మండల రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా ఇచ్చినట్లు తెలిపారు. సంబంధిత పత్రాల ప్రతులు మరియు వీడియో ఆధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశంపై మండల రెవెన్యూ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి నివేదికను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నిమ్జ్ జహీరాబాద్‌కు సమర్పించారని తెలిపారు. అభ్యంతరాలపై ప్రెస్ నోట్, డిక్లరేషన్ జారీ చేసి నాలుగు నెలల గడువు ఇచ్చిన తర్వాత గ్రామ సభల ద్వారా పూర్తిస్థాయి విచారణ జరిపి, తదనంతరం మాత్రమే పరిహారం చెల్లించబడిందని వివరించారు. శాంతి భాయ్ గతంలో మండల రెవెన్యూ



అధికారుల సమక్షంలో తనకు ఈ భూమిపై ఎలాంటి హక్కు లేదని వాంగ్మూలం ఇచ్చిన తర్వాతే జాయింట్ ఇన్స్పెక్షన్ రిపోర్ట్ సమర్పించబడిందని గైని బాయి తెలిపారు. ఆమె గత 45 సంవత్సరాలుగా తమ కుటుంబంతో సంబంధం లేకుండా బొంబాయిలో నివసిస్తూ, ప్రస్తుతం డబ్బుల ఆశతో నిరాధార ఆరోపణలు చేస్తూ తమను వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురిచేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందువల్ల ఎటువంటి ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తున్న శాంతి భాయ్‌పై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను గైని బాయి కోరారు. గైని బాయి వారసుల మధ్య ఆస్తుల పంపిణీ ఇప్పటికే చట్టబద్ధంగా జరిగిందని ఆమె స్పష్టం చేశారు.

## పోటీ పరీక్షల అభ్యర్థులు పుస్తక పఠనంపై దృష్టి సారించాలి -

**----- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, (విజన్ ఆంధ్ర) పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ప్రామాణిక పుస్తకాల పఠనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం స్థానిక బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించిన ఫౌండేషన్ ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో జనరల్ స్టడీస్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రామాణిక పుస్తకాల అధ్యయనం అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లక్ష్యం సాధించే దిశగా ప్రతి అభ్యర్థి ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని, కష్టసమయాల్లో నిరాశ చెందకుండా పట్టుదలతో చదవాలని హితవు పలికారు. క్రమశిక్షణతో శ్రమిస్తే భవిష్యత్తులో ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యమవుతాయని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి, బీసీ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన పలువురిని శాలువాలతో కలెక్టర్ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజలింగం, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఫ్యాకల్టీ రమేష్, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించి- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, (విజన్ ఆంధ్ర) సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ విసి హాల్ నుండి పాల్గొన్న ఎన్నికల సాధారణ పరిశీలకులు హన్మంత్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలోని ఆదిలాబాదు మున్సిపాలిటీలో ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఓటర్ గుర్తింపు పత్రాల పంపిణీ పూర్తయ్యిందని, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని పేర్కొన్నారు. ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు





హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెప్మా పిడి సి.వి.ఎన్. రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలను పాటించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణంలో జరిగే ప్రతి ఒక్క వార్డులో పోలీసు లు సూచించిన నియమాలను పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ స్థానిక టిటిడిసి నందు జరుగుతున్న ఏర్పాట్లను సిబ్బందికి బందోబస్తు పై జిల్లా ఎస్పీ పరిశీలించి, పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

-పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు.

పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.

-పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. -పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. తమ వెంట ఓటర్ ఐడి కార్డులను, గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలి. -వాట్సాప్ నందు సోషల్ మీడియా నందు ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో సోమవారం సాయంత్రం 5 గంటల నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుంది, ప్రచారాలు నిషేధం చేయబడతాయి. బయట వ్యక్తులు పట్టణంలో ఉండరాదు. -ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడకూడదు



తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, మావల సీఐ కర్రె స్వామి, నూతన మున్సిపల్ కమిషనర్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి – జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, (విజన్ ఆంధ్ర) : అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోని, జిల్లాలో వంద పోలింగ్ శాతం నమోదుకు భాగస్వాములు కావాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, మాజీ సైనికుల సంఘాల ప్రతినిధులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, సమాజంలోని అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా ఓటు వేసేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉందని, ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించాలని సూచించారు.. కార్యక్రమంలో భాగంగా ఓటరు అవగాహనపై తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం ప్రదర్శించిన ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరితో ఓటు హక్కు వినియోగిస్తామని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, వయోవృద్ధులు, దివ్యాంగులు, మాజీ సైనికులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కేవైసీ అప్‌డేట్ చేయించుకోండి -- జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09 , (విజన్ ఆంధ్ర) బ్యాంకింగ్ సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ఖాతాదారులు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో "మీ కేవైసీని అప్‌టు డేట్ ఉంచండి -- అంతరాయం లేని బ్యాంకింగ్ సేవలు పొందండి" అనే అవగాహన పోస్టర్లు, ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేవైసీ అప్‌డేట్ చేయకపోతే ఖాతాలపై పరిమితులు విధించే అవకాశం ఉందన్నారు. ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు ఆధార్, పాన్, ప్రస్తుత చిరునామా వంటి వివరాలను నిర్ణీత వ్యవధిలో బ్యాంకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

కేవైసీ పేరుతో వచ్చే అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్‌పై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలను బ్యాంకు శాఖల్లో లేదా అధికారిక యాప్‌ల ద్వారా మాత్రమే అప్‌డేట్ చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని బ్యాంకు శాఖల్లో అవగాహన పోస్టర్లు ప్రదర్శించి ఖాతాదారులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి బ్యాంకు ఖాతాదారులు కేవైసి అప్‌డేట్ పూర్తి చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు

గద్వాల ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర): జిల్లాలోని ప్రతి బ్యాంకు ఖాతాదారు వెంటనే తమ సమీప శాఖకు వెళ్లి కేవైసి అప్‌డేట్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు ఫైనాన్షియల్ లిటరసీ వీక్ -- 2026 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫైనాన్షియల్ లిటరసీ వీక్ 2026 కార్యక్రమాలు 09-02-2026 నుండి 13-02-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, గ్రామ సభలు, ర్యాలీలు,వాక్‌థాన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతి బ్యాంకు ఖాతాదారు తమ ఖాతాకు సంబంధించిన కేవైసి వివరాలను సకాలంలో అప్‌డేట్ చేయడం చాలా అవసరమని తెలిపారు. కేవైసీ అప్‌డేట్ చేయడం ద్వారా మోసాలు నివారించవచ్చని,ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందుతాయని తెలిపారు.జిల్లాలోని అన్ని బ్యాంకు ఖాతాదారులు వెంటనే తమ సమీప బ్యాంకు శాఖను సందర్శించి కేవైసి అప్‌డేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రావు,బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీమాత డెవలపర్స్ చైర్మన్ కాసర్ల రాజు

## - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

గోదావరిఖని ఫిబ్రవరి-09(విజన్ ఆంధ్ర) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన శ్రీమాత డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు సోమవారం న్యూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కాసర్ల రాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా నిర్మించడంలో కాసర్ల రాజు కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజాసేవా కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొనాలని కోరారు.

అనంతరం కాసర్ల రాజు మాట్లాడుతూ, తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాల పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

కాసర్ల రాజు వెంట కాంగ్రెస్ పార్టీలో శ్రీమత డెవలపర్స్ డైరెక్టర్లు కోట మల్లేష్, బొద్దు సుమన్, బొద్దుపల్లి రవి, బండ రాజయ్య, వేల్పుల రమేష్, ఓ శ్రీధర్. సంపత్,సురేష్, శ్రీనివాస్, మల్లేష్,సతీష్ లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఎ ఆధ్వర్యంలో రేపు ఉట్నూర్‌లో మెగా జాబ్ మేళా

ఉట్నూర్: మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్(వైటీసీ)లో మంగళవారం ఐ టీడీఏ ఆధ్వర్యంలో జాబ్మేళా నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధి కారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. జీ4ఎస్ సెక్యూరిటీ గార్డ్స్ విప్రో సాఫ్ట్వేర్ కాగ్నిజెంట్ సాఫ్ట్వేర్ కా ర్యాలయాల్లో సుమారు 200 సెక్యూరిటీ గార్డ్స్ ఖాళీలు ఉన్నాయని, వాటి లో జాబ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మెడ్స్, జెప్టోకేఫ్, నీలోఫర్, స్పై డర్ ఎలక్ట్రికల్స్, జీఎంఆర్ ఎయిర్పోర్ట్స్, అంగవైకల్యం ఉన్న వారి కోసం ఇత ర ప్రైవేట్ కంపెనీల్లో 500 ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయన్నారు. ప్రతినెల వేతనం రూ.10వేల నుంచి రూ.18వేలు, ఈఎస్ఐ, ఈపీఎఫ్ క లిపి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న యువతి యువకులు పద వ తరగతి, ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయినవారు వయస్సు 18 నుంచి 35 ఏళ్లలోపు వారు విద్యార్హత సర్టిఫికెట్లతో కొమురంభీం ప్రాంగణం లోని వైటీసీలో ఉ దయం 10గంటల నుంచి ప్రారంభంకానున్న జాబ్మేళా కు హాజరు కావాలన్నారు. మిగతి వివరాల కోసం 90102 95910, 96667 48105, 94935 35052లలో సంప్రదించాలన్నారు.

# బాధితులకు ఎల్లవేళలా అండగా ఉండాలి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, (విజన్ ఆంధ్ర) : ప్రతి సోమవారం ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజల సమస్యలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. ఇందులో భాగంగానే సోమ వారం జరిగిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి 13 ఫిర్యాదుదారులు విచ్చేసి, నేరుగా జిల్లా ఎస్పీ కి తమ సమస్యలను విన్నవించుకున్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి తగు న్యాయం చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ ని కలిసిన ఫిర్యాదుదారులలో కుటుంబ సమస్యలు, భూతగాదాలు, పలు కేసుల పురోగతిపై సమస్యలు, భార్యాభర్తల సమస్యలు ఉన్నాయి. అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, కేసులను నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలపై, తమ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ కి 8712659973 నెంబర్ ద్వారా వాట్సాప్ మెసేజ్ రూపంలో సంప్రదించవచ్చును. ఈ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత,సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఎన్నికలలో 2వ కౌన్సిలర్ అభ్యర్థిగా లక్ష్మీ నర్సమ్మ, 5వ వార్డ్ నాగరాజు, 27వ వార్డ్ వై.గోవిందు, 36వ లక్ష్మీ మురళి కి మద్దతుగా లిద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు.

5వ వార్డ్, 2వ వార్డ్ 27వ వార్డ్ నందు మీటింగ్ నిర్వహించారు.

36వ వార్డ్ వడ్లవీధి నందు ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యే ని కౌన్సిలర్ అభ్యర్థి ,నాయకులు కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ

గద్వాల పట్టణ అభివృద్ధి కోసం నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి పట్టణాన్ని అభివృద్ధి వైపుగా నడిపించడం జరుగుతుందని అన్నారు.ప్రతి వార్డ్ సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి వార్డ్ పార్కులు ఏర్పాటు చేయడం జరిగింది. వీధిదీపాలు, ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా గద్వాల జిల్లా కేంద్రం అభివృద్ధిలో భాగంగా కోట్లు రూపాయలు తీసుకుని వచ్చి ప్రధాన రహదారుల రోడ్లు నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది.ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు 6 గ్యారెంటీ లను అమలు చేయడం జరుగుతుంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. అదేవిధంగా గద్వాల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. సన్న బియ్యం, రేషన్ కార్డులు, సబ్సిడీ లో వంటగ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇలా అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.గద్వాలలో అనేకమైన పథకాలను సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో చేయడం జరిగినది. గతంలో రాష్ట్రంలోని గద్వాల ప్రాంతం వెనుకబడి ప్రాంతంగా పిలువ బడేది. ఇప్పుడిప్పుడే గద్వాల ప్రాంతం అక్షరాస్యతలో ముందంజలో ఉన్నది. గద్వాల నియోజకవర్గంలో నర్సింగ్ కాలేజీ మెడికల్ కాలేజీ, తీసుకో రావడం జరిగినది. త్వరలోనే గద్వాలకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ట్రైబల్ ఐటీ, నవోదయ విద్యాలయాల్లో తీసుకొని వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తాను. ఈ ప్రాంతంలోని ప్రతి ఒక్క పిల్లవాడు విద్యార్థులు చదువుకోవాలి చదువుకోవడం వల్లనే జీవితాలు మంచిగా ఉంటాయని తెలిపారు.

గద్వాల టౌన్ లో భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఫిబ్రవరి 11వ తేదీ రోజున మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు హస్తం పై గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీ తో గెలిపించగలరని మనవి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, చెన్నయ్య ,శేషం పల్లి నర్సింహులు, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు,

వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఆలయం కమిటీ చైర్మన్ కురవ సతీష్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్లు డి.ఆర్. విజయ్, వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్ జిల్లా నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, డి.వై రామన్న ,భీమ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రవీణ్, శ్రీరాములు, గంగాధర్ గౌడ్, రంగస్వామి రాముడు సవారన్న,గాంధీ ప్రసాద్, సూర్య ప్రకాష్ రావు, లడ్డు రఘు, రాముడు ,రవి, సువంద బీసన్న, దావీదు, నర్సింహులు రామకృష్ణ, కర్రెప్ప, ప్రవీణ్,మహేష్, యోగి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ మున్సిపల్ అభ్యర్థులను గెలిపించాలి: శ్రీనివాసరెడ్డి



ఆదిలాబాద్, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ లో సోమవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్ ఛార్జ్ కంది శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఆయా కాలనీలలో నిర్వహించిన రోడ్ షోలలో వార్డ్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో చాలా ఆనందంగా ఉన్నారన్నారు. రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 5వందలకే గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. ప్రతి మహిళకు ఆర్థిక చేయూత కింద నెలకు 2500 పథకం త్వరలో ప్రారంభం కానుందన్నారు. వార్డులలో సమస్యలు తీరాలంటే, ఆదిలాబాద్ పట్టణం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు, కొండా గంగాధర్, లోక ప్రవీణ్ రెడ్డి, శాంతన్ రావు, వామన్ వాంఖడే, రాందాస్ నాక్లే, అల్లూరి భూమారెడ్డి, మామిడి మల్లారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలి

### తహసీల్దార్ కె రవి కుమార్ కు జిపిఓ ల వినతి పత్రం



మల్హర్, ఫిబ్రవరి 09 విజన్ ఆంధ్ర : మండలంలోని ఆయా గ్రామాల్లో జిపిఓలుగా విధుల నిర్వహిస్తున్న గ్రామ పాలన అధికారులు సోమవారం జిపిఓ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిపిఓ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలని మండల తహసీల్దార్ కె రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గతంలో వీఆర్ఏ లుగా జీవో నెంబర్ 81 ద్వారా పదోన్నతి పొంది ప్రస్తుతం డైరెక్ట్ రిక్రూట్ మెంట్– జిపిఓ లుగా పదోన్నతి పొందిన ఉద్యోగానికి సంబంధించిన ఆర్డర్ కాపీ జూనియర్ సహాయకులుగా, రికార్డ్ అసిస్టెంట్ గా, లాస్ట్ గ్రేడ్ సర్వీస్ లుగా గతంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాలు అయిపోయినందున ప్రభుత్వం వెంటనే సర్వీస్ ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అసోసియేషన్ జిల్లా మహిళ అధ్యక్షురాలు సిహెచ్ స్వర్ణలత, ఉపాధ్యక్షులు ఎం. రాజు, జనరల్ సెక్రటరీ గొట్టం నరేష్, సిహెచ్ రాజు, ఎం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియ బుకింగ్ అప్ ద్వారా చేసుకోవాలి



కాగజ్ నగర్ ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల రైతు వేదికలో ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ అప్ పైన మండలం లోని ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుట్ వెంకట్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ అప్ లో యూరియా బుకింగ్ ఎలా చేయాలనేది పవర్ పాయింట్ ద్వారా వివరించారు ఆనంతరం రైతులు యూరియా అప్ లో బుకింగ్ చేసుకున్నాక ఒక బుకింగ్ నెంబర్ వస్తుందని తెలిపారు. రైతులు వారికీ నచ్చిన షాప్స్ లో మన డివిజన్ పరిధిలో గల ఏ మండలం లోనైనా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే కౌలు రైతులకు కూడా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని, పట్టా లేని భూములకు కూడా పంట నమోదు చేసుకున్నాక వారికీ కూడా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు రైతులు బుకింగ్ చేసుకున్నాక ఐ డి నెంబర్, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ తీసుకోని రాగలరని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయం అధికారి గౌరవ ప్రేమలత వ్యవసాయ విస్తరణ అధికారులు అంజన్న, ఘన్ శ్యామ్, రాజేశ్వర్, కవిత, రష్మిత మరియు ప్రాథమిక సహకార సంఘం సీ ఈ ఓ రాజేష్, ఫర్టిలైజర్ డీలర్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం అడుగేసిన బండారు మంగమ్మ వెంకన్న..

### పారదర్శక పాలన.. ప్రజా సేవే లక్ష్యంగా..



సూర్యాపేట ఫిబ్రవరి 09:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికలు ముగిస్తున్న వేళ పట్టణ భవిష్యత్తును కీలక ఘట్టానికి ప్రజలు సిద్ధమవుతున్నారు. సోమవారం ఈ సందర్భంగా 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బండారు మంగమ్మ వెంకన్న ప్రజల ముందుకు వస్తూ అభివృద్ధి పారదర్శక పాలన, ప్రజాసేవ అనే లక్ష్యాలతో ఆశ్చర్య కోరుతున్నారు. తొమ్మిదవ వార్డు అభివృద్ధి లక్ష్యమని వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన బాధ్యతని స్పష్టంగా చెబుతున్నారు. వీధిలైట్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం పేదల సంక్షేమం వంటి అంశాలపై నిరంతరం పోరాడుతానని హామీ ఇస్తున్నారు. ప్రజల వద్దనే ఉంటూ ప్రతి ఇంటి సమస్యను తన సమస్యగా భావించి పనిచేయడమే తన రాజకీయ ధర్మమని పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా మంగమ్మ వెంకన్న మాట్లాడుతూ 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను. వార్డు అభివృద్ధికి వార్డు గౌరవానికి మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గౌరవించండి అని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో తొమ్మిదవ వార్డు ప్రజలు తీసుకున్న నిర్ణయమే రేపటి 9వ వార్డు దిశను నిర్ధారిస్తుందని అభివృద్ధి వైపు అడుగులు వేయాలంటే బండారు మంగమ్మ వెంకన్న కు మద్దతు ఇవ్వాలని ఆయన అభిమానులు నాయకులు పిలుపునిస్తున్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి: జయలక్ష్మి




ఆదిలాబాద్, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సన్నాహాక సదస్సులో ఆమె పాల్గొని కార్యక్రమ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో 5 మండలాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. 29 కేంద్ర కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ అమలకు సిద్ధమైందన్నారు. దీన్ని కార్మిక, కర్షక, మేధావి వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కావున నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాల్సిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న జిల్లా ఉపాధ్యక్షులు వెంకటమ్మ, నవీన్ కుమార్, గంగన్న జిల్లా సహాయ కార్యదర్శులు సురేందర్, దర్శనాల నగేష్, పండుగ పోచన్న, సుజాత, జిల్లా కమిటీ సభ్యులు, లింగాల చిన్నన్న, అర్కా వెంకట్రావు, సోనేరావు, ఇంద్రజ్, గంగన్న,కాంత సుజాత, లక్ష్మి పార్వతి, లక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు

# దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయండి

కొడిపల్లి ఫిబ్రవరి09 ( విజన్ ఆంధ్ర )లి ఫిబ్రవరి 12న తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనీ జయప్రదం చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అయక్షురాలు శ్యామల అన్నారు. ఫిబ్రవరి 12 వ తేదీన సమ్మెలో కొడిపల్లి పి హెచ్ సి లోని ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొంటున్నామని పి హెచ్ సి డాక్టరు గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడులను అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. కార్మికులు తమ హక్కులు సాధించుకోవడానికి ఈ చట్టాలు కనీస వేతనం, పిఎఫ్ ఈఎస్ఐ, ఇతర హక్కులు సాధించుకొని కార్మికులు త హక్కులను పొందుతున్నారని అన్నారు .ఆశా వర్కర్లకు ఇప్పటి వరకు ఫిక్స్డ్ వేతనాన్ని నిర్ణయించి అమలు

## ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ



చేయకుండా పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యజమానులకు అనుకూలంగా చట్టాలను రద్దు చేసి వాటి స్థానం లో లేబర్ కోడులను అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర నష్టం అన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ,, 26 వేల రూపాయలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న సమ్మె జరుగుతుందని అన్నారు. మండలం లో ఉన్న కార్మికులు అందరూ తప్పకుండా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ,బాలమని,మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి 4వ వార్డులో మారం కుమార్ ఇంటింటి ప్రచారం

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 4వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మారం కుమార్ గెలుపు దిశగా దూసుకెళ్తున్నారు. మారం కుమార్‌కు మద్దతుగా వార్డు ప్రజలతో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 4వ వార్డు ప్రజలు మరోసారి మారం కుమార్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మారం కుమార్ గెలుపు ఖాయమంటూ వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతుండటం గమనార్హం. గతంలో చేసిన అభివృద్ధిని చూసే మరోసారి గెలిపించబోతున్నామని ఓటర్లు తెలిపారు. ఈ సందర్భంగా 4వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మారం కుమార్ మాట్లాడుతూ, గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ సౌకర్యం, మంచినీటి సరఫరా, మురికి కాల్వల నిర్మాణం, సిమెంటు రోడ్ల ఏర్పాటు, వివిధ రకాల పెన్షన్ల మంజూరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. 4వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతుండగా, మారం కుమార్‌కు ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.

## గజ్వేల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి: కూన శ్రీశైలం గౌడ్

### -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులకు గడపగడపకు ప్రచారం

### - కార్నర్ మీటింగ్‌ల్లో ఉత్సాహభరిత ప్రసంగం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మాజీ శాసనసభ్యులు, గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కూన శ్రీశైలం గౌడ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం ఎన్నికల ప్రచార చివరి రోజున మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 5వ, 13వ, 15వ, 16వ, 18వ మరియు 19వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మహమ్మద్ షరీఫ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ సత్తయ్య, నక్క సంతోష్ రాములు, సత్యలక్ష్మి యాదగిరి, సయ్యద్ మతిన్, మున్వర్ అలీ లకు మద్దతుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి తో కలిసి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.



మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయికి చేరాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## వేములవాడ మున్సిపల్ 26 వార్డులో గడపగడప ప్రచారం



వేములవాడ టౌన్ ఫిబ్రవరి 09 ( విజన్ ఆంధ్ర) వేములవాడ మున్సిపల్ 26 వార్డులో బిజెపి అభ్యర్థి మామిండ్ల అమర్న లక్ష్మీరాజం గడపగడప ప్రచారంలో చిన్నమనేని వికాస్ రావు, దీప మద్దతుగా వచ్చి వార్డు ప్రజలను ఆదరించండి ఆశీర్వదించండి.. వార్డులో ఉన్న సమస్యలపై ప్రతి ఒక్కటి వివరిస్తూ హామీ ఇస్తూ వారు ప్రచారంలో తెలియజేశారు. ప్రతి ఇంటి ముంగిట నిలబడి వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, అభివృద్ధిపై తన స్పష్టమైన హామీలను వినిపించారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తానని భరోసా ఇచ్చారు. పేదల సంక్షేమమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఇంటింటా ప్రచారానికి మహిళలు, యువకులు, పెద్దలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి కమలం పువ్వు గుర్తుపై ఓటేసి గెలిపించగలరని కోరారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణతో గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ప్రజలే తన బలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, వార్డు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా విధులు చేపట్టాలి...

### సీపీ సాయి చైతన్య

బోధన్, ఫిబ్రవరి09 (విజన్ ఆంధ్ర) : బోధన్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో నిజామాబాద్ సీపీ సాయి చైతన్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బోధన్ డివిజన్ పరిధిలో జరగనున్న సందర్భంగా బందోబస్తు బోధన్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. బోధన్ డివిజన్ పరిధిలోని సమస్యాత్మకమైన, అతి సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషనులను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి ప్రచారం గుర్తులను ప్రదర్శించడం నివారించాలన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి వీలులేకుండా అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. సంబంధిత పోలీసు సిబ్బంది ఆయా ప్రదేశాలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారుజామునే తమకు కేటాయించిన పోలింగ్ బూత్ యందు సక్రమమైన విధులు నిర్వహించాలని, ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తము పూర్తి అయ్యేవరకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధినిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న అట్టి సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ పి.శ్రీనివాస్, ఎస్.హెచ్.ఓ. వెంకట్ నారాయణ, రూరల్ సి.ఐ.విజయ్ బాబు, రుద్రూర్ సి.ఐ.కృష్ణ, ఎలక్షన్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా గుట్టల మల్లన్న కళ్యాణం

మేడ్చల్,ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర): గుండ్ల పోచంపల్లి 299 డివిజన్ పరిధిలోని గౌడవెల్లి గుట్టల మల్లన జాతర ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుండ్లపోచంపల్లి 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లపోచంపల్లి 299 ప్రజలందరూ ఎల్లప్పుడూ, ఆయురారోగ్యాలతో, పిల్లపాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని సాయిపేట శ్రీనివాస్ కోరుకున్నట్లు తెలిపారు. మల్లన్న కళ్యాణ మహోత్సవానికి తన వంతు సహాయంగా 50 వెయ్యిల నగదు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, తల్లారి వెంకటేశ్, ఒడ్డే ప్రవీణ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి...

### ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

బోధన్,ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే పట్టణాల అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం బోధన్ పట్టణంలో ఆయన విస్తృత పర్యటన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ల అభ్యర్థులకు మద్దతుగా రాకాసిపేట్, శక్కర్ నగర్ లోని 2,3,4,10,11,12 వార్డులలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మీర్ గౌస్, రేఖం రేణుక దాస్, సమీనా మన్నన్, మిద్దెల రామరాజు, సహనా సుల్తానా, ఈర్నాల శంకర్, యేశాల సంధ్య సూరి, ప్రభాకర్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని



వార్డులలో అపరిష్కృతంగా ఉన్న పనులను చేపట్టామని, ఇంకా ఏమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డులను అందించామని గుర్తు చేశారు. ఇళ్ల పట్టాలు అందజేస్తామని హామీనిచ్చారు. పట్టణంలో 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నామన్నారు. నర్సింగ్ కళాశాల కోసం 20కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశామన్నారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి పట్టణంలోని 38వార్డులలో బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ జాదవ్ హస్తం గూటికి చేరారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనం పల్లి ఎల్లయ్య, నవీన్, విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా రాంపల్లి బండమీద తీర్థం బ్రహ్మోత్సవాలు

## పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు

బోడుప్పల్ ,ఫిబ్రవరి9(విజన్ ఆంధ్ర) : జిహెచ్ఎంసీ పరిధిలోని రాంపల్లిలోని శ్రీ శ్రీ శ్రీ కేతిక భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే బండమీద తీర్థం బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఈసారి భక్తుల సందడితో అంగరంగ వైభవంగా సాగాయి. గ్రామమంతా పండుగ వాతావరణంతో ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమానికి ఆలయ పూజారి చిందం పరమేష్ ఆహ్వానం మేరకు మాజీ కార్పోరేటర్ కొత్త చందర్ గౌడ్, మాజీ గ్రామపంచాయతీ సభ్యులు కుర్రి శివశంకర్, కొత్త ప్రభాకర్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు శ్రీరంగ బ్రహ్మన్న గౌడ్, కొత్త గణేష్ గౌడ్, గండేపల్లి సుధాకర్ లు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ప్రతి ఏటా లాగే బండమీద తీర్థం ఊరేగింపు సమయంలో భక్తుల జయజయధ్వానాలతో పరిసరాలు మార్మోగాయి. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఉత్సవాల నిర్వహణలో సమన్వయంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని నిర్వాహకులు తెలిపారు.

# గరిడేపల్లిలో రోడ్డు ప్రమాదం

## ఒకరికి తీవ్ర గాయాలు

గరిడేపల్లి ఫిబ్రవరి 10 విజన్ ఆంధ్ర: గరిడేపల్లి మండల కేంద్రంలోని హెచ్.పీ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద వివరాలు: అబ్బిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన చల్ల సోమయ్య తన టీవీఎస్ బైక్ (టీజీ 05 జూ 7526) పై హెచ్.పీ పెట్రోల్ బంకులోకి వెళ్తుండగా, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన మరో బైక్ (టీజీ 05వఇ7501) బండి బలంగా ఢీకొట్టింది. రాజు వైఫ్ ఆఫ్ అనూష అత్తగారి ఇంటి నుంచి సాగర్ సొంత ఊరు సాగర్ వెళుతుండగా యూనికాన్ బండి ఢీకొట్టడంతో సోమయ్య ఒక్కసారిగా రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో సోమయ్య కాలు విరిగి తీవ్ర రక్తస్రావం కావడంతో గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. వాహనాల అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



మల్యాల. ఫిబ్రవరి 09( విజన్ ఆంధ్ర ): మల్యాల మండల పరిధిలోని నూకపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం చేయూతనిచ్చింది. మల్యాల మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు.?87 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేశారు. ?విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి, అత్యధిక మార్కులు సాధించాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆదిత్య, సర్పంచ్ శ్రీనివాస్, గంగస్వామి, తిరుపతి మరియు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మా భూములు మాకే కావాలి..!

బల్మూర్ (అచ్చంపేట) ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూర్ మండలంలో చేపడుతున్న రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం పనులకు అన్ని అడ్డంకులే 2021.- 2022 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణానికి భూములు కోల్పోయే రైతుల నుంచి ఇప్పటివరకు అటు అధికారులు ఇటు ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతుల అభిప్రాయాలు తీసుకోలేదు ఈ ప్రాంత రైతంగం మాకు రిజర్వాయర్ వద్దు మా భూములు మాకే ముద్దు అంటూ సంవత్సరాల తరబడి నుంచి పోరాటాలు కొనసాగిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు పెద్ద ఎత్తున రైతులతో గ్రామసభ నిర్వహించారు అప్పుడు కూడా రైతులు రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం ను వ్యతిరేకత చూపించారు అయినా కూడా దశలవారీగా రైతులు తమ పోరాటాలు కొనసాగిస్తూ వస్తున్నారు. తాజాగా బల్మూర్ పక్కన నిర్మాణం చేపట్టే రిజర్వాయర్ పనులను కాంట్రాక్టర్లు కొంత మొదలుపెట్టారు మళ్ళీ రైతుల్లో ఆందోళన మొదలైంది సుప్రీంకోర్టు హైకోర్టు స్పెషల్ కోర్టు ఎన్నో విధాలుగా ఒక కమిటీ ద్వారా రైతుల ఆర్జీలను తీసుకొని కోర్టుల ద్వారా రైతుల అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ వస్తున్నారు. తమకు ఉన్న కొద్ది గొప్ప భూములను రిజర్వాయర్ నిర్మాణం చేస్తే పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలు కోల్పోతామని తమ కుటుంబాలను పోషించుకోలేమని కష్టతరమైతుందని రైతులు పదేపదే పోరాటాలు చేస్తూ వస్తున్నారు తాజాగా సోమవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని మండల కేంద్రమైన బల్మూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు రెవెన్యూ అధికారులు రైతులతో అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రెవెన్యూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ రెడ్డి తహసిల్దార్లు రెవిన్యూ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొని రైతుల అభిప్రాయాలను సేకరించేందుకు రావడం జరిగింది రిజర్వాయర్ నిర్మాణంలో మీ భూములతో పాటు ఇతర పంటలు తోటలు ఇంకేమైనా ఆస్తులు ఉన్నాయని అధికారులు రైతుల ద్వారా అభిప్రాయ సేకరణ నిర్వహించారు ఇందుకు రైతులు నిరాకరించారు మొదటినుంచి తమ భూములలో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టవద్దని తమ భూములు తమకు కావాలని చెప్పుకుంటూ రావడం జరిగింది అన్నారు రైతులు ప్రభుత్వం మాతోని ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే ఈ మధ్యకాలంలో కాంట్రాక్టర్లు రిజర్వాయర్ నిర్మాణం కోసం కొంతమేర పనులు చేపట్టడం జరుగుతుందని వాటిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని రైతులు భీమా వ్యక్తం చేశారు మా భూములు మాకే కావాలి తమ్ముడు ఇలాంటి అభిప్రాయాలు చెప్పమని రైతులు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు తమకున్న కొద్దిపాటి భూములు రిజర్వాయర్లో కోల్పోతే తమ పరిస్థితి ఏమిటని రైతులు అధికారులను ప్రశ్నించారు ప్రభుత్వ నిబంధనల మేరకే అభిప్రాయ సేకరణ చేపడుతున్నామని అధికారులు రైతులకు మస్తు చెప్పిన కూడా రైతులు పూర్తిగా నిరాకరించారు బల్మూరు మండలంలో చేపడుతున్న రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణంలో 2006 ఎకరాల భూములను రైతులు కోల్పోవడం జరుగుతుంది ఇందుకోసం తమ భూములు తామే తమకే కావాలని అనేక పర్యాయాలు పోరాటాలు చేస్తూ హైకోర్టు సుప్రీంకోర్టు స్పెషల్ కోర్టులకు వెళ్తూ పిటిషన్లు దాఖలు చేసున్నారు ఏది ఏమైనప్పటికీ రిజర్వాయర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నామని ఎట్టి పరిస్థితుల్లో కూడా రిజర్వాయర్ నిర్మాణం చేపట్టవద్దని రైతాంగం భీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పోలీస్ సిబ్బంది రైతాంగం పాల్గొన్నారు

# యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన

వాజేడు,ఫిబ్రవరి9(విజన్ ఆంధ్ర): యూరియా బుకింగ్ యాప్ పై రైతులు అవగాహన కలిగి ఉండాలని వాజేడు వ్యవసాయ అధికారి వజీద్ అన్నారు. సోమవారం చెరుకూరు గ్రామంలో ఉన్న అగ్రోస్ దగ్గర రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల మొబైల్ లలో యాప్ డౌన్లోడ్ చూపించి, యూరియా బస్తాలు బుక్ చేసుకునే విధానాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరీష్, రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ.!

ఖానాపూర్: సుమారు వందలాది బైకులతో ర్యాలీలో పాల్గొన్న ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారు గులాబీ జెండాలతో మారుమోగిన ఖానాపూర్ పట్టణం. యువత కేరింతలతో ఉత్సాహంగా సాగిన బైక్ ర్యాలీ బైక్లపై జెండా పట్టి జై కొట్టిన నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ గారు మాట్లాడుతూ ఖానాపూర్ కు రూ.25కోట్ల అభివృద్ధి పనులఅప్పటి ఖజ= ప్రభుత్వంచేసిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ 25కోట్లను వాపస్ తీసుకుని మోసం చేసిన కాంగ్రెస్కు ఓట్లు వేసి గోసపడదామా అని ప్రశ్నించారు. కేసీఆర్ పేరు ఎత్తే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని ఘాటు విమర్శలు. 420 హామీలు ఇచ్చి ఒక్కటైనా పూర్తిగా అమలు చేయలేదని ప్రశ్న. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ మాట తప్పిందని ఆరోపణ కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి వెళ్తే ప్రజలే ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారని వ్యాఖ్య. రైతుబంధు, రైతు భరోసా, బోనస్ ఎగ్గొట్టారని ఆరోపణ. గ్యాస్ సిలిండర్ సబ్సిడీతో ప్రజలను మోసం చేశారని విమర్శ. పెన్షన్లు 4000 ఇస్తామని చెప్పి అమలు చేయలేదని మండిపాటు ఒక్కో వృద్ధుడిపై సుమారు 60,000 బాకీ ఉందని వెల్లడి విద్యార్థులకు స్కూటీలు, మహిళలకు తులం బంగారం హామీలు గాలికొదిలేశారని ఏద్దేవా గిరిజనుల అభివృద్ధిని కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపణ కేసీఆర్ హయాంలో అభివృద్ధి జరిగిందని ప్రజల విశ్వాసం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం తప్పదని హెచ్చరిక.ఖానాపూర్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులకు గడపగడపకు ప్రచారం**

**- కార్నర్ మీటింగ్లో ఉత్సాహభరిత ప్రసంగం**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్-–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మాజీ శాసనసభ్యులు, గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూన శ్రీశైలం గౌడ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం ఎన్నికల ప్రచార చివరి రోజున మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 5వ, 13వ, 15వ, 16వ, 18వ మరియు 19వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మహమ్మద్ షరీఫ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ సత్తయ్య, నక్క సంతోష్ రాములు, సత్యలక్ష్మి యాదగిరి, సయ్యద్ మతిన్, మున్వర్ అలీ లకు మద్దతుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి తో కలిసి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయికి చేరాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.





ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

మంగళవారం,ఫిబ్రవరి 10 - 2025




# మునిసిపల్ ప్రచారానికి తెర..!



- చివరి రోజు హోరెత్తిన ప్రచారం.. -అసెంబ్లీ ఎన్నికలను తలపించిన ప్రచార పర్వం

-12 మునిసిపాలిటీల్లో 11న పోలింగ్ -బరిలో 1078 మంది అభ్యర్థులు -13న తేలనున్న ప్రజాతీర్పు

2లో

## మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో..

## ఒత్తిడికి లోను కావొద్దు..!




-వరంగల్ కలెక్టర్ సత్యశారద

- మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ పూర్తి

3లో

## స్కూల్ బస్సును ఢీకొట్టిన

## ట్రాక్టర్



-ఇరువురి మృతి

-12 మందికి గాయాలు

3లో

# మునిసిపల్ ప్రచారానికి తెర!

చివరి రోజున హోరెత్తిన ఎన్నికల ప్రచారం

అసెంబ్లీ ఎన్నికలను

తలపించిన ప్రచార పర్వం

12 మున్సిపాలిటీల్లో 11న పోలింగ్

బరిలో 1,072 మంది అభ్యర్థులు

13న తేలనున్న ప్రజా తీర్పు

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అధికారికంగా తెరపడింది. సోమవారం సాయంత్రం 5 గంటలతో ప్రచార హోరు ముగియడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా శాంతించింది. జిల్లాలోని 12 మున్సిపాలిటీల పరిధిలో చివరి రోజు ప్రచారం అసెంబ్లీ ఎన్నికలను తలపించే రీతిలో హోరెత్తింది. ప్రధాన రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు సుడిగాలి పర్యటనలు, భారీ రోడ్ షోలు, ఇంటింటి ప్రచారాలతో ఓటర్లను ఆకట్టుకునేందుకు చివరి క్షణం వరకు ప్రయత్నాలు చేశారు.. ప్రచారం ముగిసిన వెంటనే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మైకులు మూగబోయాయి. పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి బహిరంగ ప్రచార కార్యక్రమాలకు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. 48 గంటల సైలెన్స్ పిరియడ్ కూడా అధికారికంగా అమల్లోకి వచ్చింది.

### 12 మున్సిపాలిటీల్లో హోరాహోరీ పోరు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు, భూపాలపల్లి, జనగామ, వర్ధన్నపేటతో పాటు కొత్తగా ఏర్పడిన కేసముద్రం, స్టేషన్ ఘనపూర్, ములుగు, మున్సిపాలిటీల్లో ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 260 వార్డులకు పోలింగ్ నిర్వహించనుండగా, పట్టణాభివృద్ధి, ప్రధాన సమస్యలు, డ్రైనేజీ, రహదారులు, ఉపాధి అవకాశాలు వంటి అంశాలు

ప్రచారంలో ప్రధాన అజెండాగా నిలిచాయి. ఈ ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా 1,072 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి 249 మంది, బీఆర్ఎస్ నుంచి 259 మంది, బీజేపీ నుంచి 238 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, మిగతావారు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. చాలా వార్డుల్లో ద్విముఖ పోటీ నెలకొనగా, కొన్ని ప్రాంతాల్లో త్రిముఖ పోటీ కూడా కనిపిస్తోంది. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో పోలింగ్ శాతం ఎలా



ఉండబోతుందన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.మహబూబాబాద్, నర్సంపేట, జనగామ వంటి మున్సిపాలిటీల్లో రెబల్ అభ్యర్థుల బెడద ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారింది. ఈ రెబల్స్ ఓట్ల చీలికకు కారణమై ఫలితాలను తారుమారు చేసే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రచారంలో ప్రధాన పార్టీలన్నీ బీసీ ఓటు బ్యాంకును లక్ష్యంగా చేసుకుని వ్యూహాలు రచించాయి. 43 శాతం రిజర్వేషన్ల డిమాండ్ నేపథ్యంలో బీసీ వర్గాలను ఆకట్టుకునేందుకు ప్రత్యేక హామీలు ఇచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాల అమలును ప్రధానంగా ప్రస్తావించగా, బీఆర్ఎస్ గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని ఎత్తిచూపింది.ప్రభుత్వం మున్సిపల్ అభివృద్ధికి ఉమ్మడి జిల్లాలో రూ.6,116 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రచారంలో ప్రకటించింది.

### పోలింగ్ కు సిద్ధమైన యంత్రాంగం

ఫిబ్రవరి 11, 2026న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, ఫలితాలు ఫిబ్రవరి 13న వెల్లడించనున్నారు. ప్రచారం ముగియడంతో ఎన్నికల యంత్రాంగం పూర్తిగా పోలింగ్ ఏర్పాట్లపై దృష్టి సారించింది. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు నిరంతర గస్తీ నిర్వహిస్తున్నాయి. నగదు పంపిణీ, మద్యం, బహుమతుల పంపకం వంటి ప్రలోభాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. హోరెత్తిన ప్రచార పర్వం ముగియడంతో ఇప్పుడు ఓటర్ల నిర్ణయమే అత్యంత కీలకంగా మారింది. పట్టణాల అభివృద్ధిపై ప్రజలు ఎవరికి పట్టం కడతారన్నది ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్ ద్వారా స్పష్టమవనుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ మున్సిపల్ ఎన్నికలు రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. ఫలితాలు అధికార పార్టీల భవిష్యత్ వ్యూహాలకు దిశానిర్దేశం చేయనున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి ఫిబ్రవరి 13న వెలువడే ప్రజా తీర్పుపైనే కేంద్రీకృతమైంది.

### -ఇక డబ్బు పంపిణీ..

ప్రచారం ముగిసిపోవడంతో మున్సివల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు చివరి ప్రయత్నంగా ఓటర్లకు డబ్బు పంపిణీ చేయడంలో మునిగిపోయారు. ఇప్పటికే కొన్ని మున్సిపాలిటీల పరిధిలోని వివిధ వార్డుల్లో బరిలో ఉన్న అభ్యర్థులు కొందరు ఓటర్లకు డబ్బు పంపిణీ చేయడం మొదలుపెట్టినట్లు తెలిసింది. ఒక్కో ఓటుకు రూ.2 వేలకు తగ్గకుండా డబ్బు పంపిణీ చేసే పనిలో అభ్యర్థులు ఉన్న ట్లు సమాచారం. ఇక అన్ రిజర్వుడు (జనరల్) స్థానాల్లో ఒక్కో ఓటుకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు డబ్బు పంపిణీ చేసే పనిలో అభ్యర్థులు, పార్టీలు ఉన్నట్లు తెలిసింది. ఇక మున్సిపాలిటీ చైర్మన్ పదవిని ఆశిస్తున్న అభ్య ర్థుల వార్డుల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. ఎలాగైనా చైర్మన్ పదవిని దక్కించుకోవాలనే పట్టుదలతో ఉన్న అభ్యర్థులు తమ వార్డులో గెలిచేందుకు ఓటర్లకు డబ్బు పంపిణీ చేయడంలో పోటీ పడుతున్నట్లు తెలిసింది.

ఎందుకంటే కౌన్సిలర్ గా గెలిస్తేనే చైర్మన్ వదవి రేసులో దిగే పరిస్థితి. దీంతో చైర్మన్ పదవి ఆశిస్తున్న అభ్యర్థుల వార్డుల్లో డబ్బు పంపిణీ ఓటుకు రూ.5వేల వరకు జరిగే అవకాశం ఉన్నట్టు తెలిసింది. మొత్తంగా అభ్యర్థులు, పార్టీలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే నిమగ్నమైనట్లు సమాచారం.

## 11న వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీల ఎన్నికల నేపథ్యంలో సెలవు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వర్ధన్నపేట ఫిబ్రవరి 9 ( విజన్ ఆంధ్ర ) :** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను ఈనెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున స్థానిక సెలవు గా ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం కలెక్టర్ కు కల్పించబడిన అధికారాల మేరకు వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటిలో పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీన ప్రభుత్వ, సంస్థల ఉద్యోగులకు, సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాలు విద్యాసంస్థల భవనాలకు ఈనెల 10వ తేదీన (మంగళవారం) పోలింగ్ కు ముందు రోజు, 11వ తేదీన (బుధవారం) పోలింగ్ రోజు, 13వ తేదీ (శుక్రవారం ) ఓట్ల లెక్కింపు తేదీల్లో సెలవును ప్రకటించినట్లు పేర్కొన్నారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియెగించు కోవాలని కలెక్టర్ కోరారు.

## 5వ రోజు కొనసాగుతున్న మేడారం హుండీ లెక్కింపు



**వరంగల్ /హన్మకొండ ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర) :** మేడారం హుండీ లెక్కింపు కొనసాగుతోంది. హన్మకొండలోని టీటీడీలో 5వ రోజు సోమవారం హుండీ లెక్కింపు చేశారు.సోమవారం 163 హుండీలు లెక్కించగా 1,12,63,000 రూపాయలు ఆదాయం వచ్చింది. మేడారం హుండీలు 5 రోజులు లెక్కింపు చేయగా మొత్తం 788 హుండీలకు గాను 11,83,85,116 /- రూపాయల ఆదాయం వచ్చింది.

# ఎన్నికల నిర్వహణలో ఎవరూ ఒత్తిడికి లోను కావొద్దు

## కలెక్టర్ సత్యశారద
## మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ పూర్తి

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జనరల్ అబ్జర్వర్ కిల్లు శివకుమార్ నాయుడు సమక్షంలో మైక్రో అబ్జర్వర్లకు మాస్టర్ ట్రైనర్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రెండవ ఆర్డినరీ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ ఎన్నికల లో పోలింగ్ ప్రక్రియను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్సర్వర్ల పాత్ర నిర్వహణకు సంబంధించి ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నర్సంపేట మున్సిపాలిటీలో 8 క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్, వర్ధన్నపేట మున్సిపాలిటీలో 6 క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ గుర్తించగా, మొత్తం 17 మంది మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కిల్లు శివకుమార్ నాయుడు మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ పోలింగ్ విధి విధానాలను కచ్చితంగా అనుసరిస్తూ, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, విజయవంతంగా ముగిసేలా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతతకు మైక్రో అబ్జర్వర్లే కీలకమని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతి ప్రక్రియను జాగ్రత్తగా పర్యవేక్షించాలని, ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను




ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎవరూ ఒత్తిడులకు లోనుకాకుండా, చట్టబద్ధంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ట్రైనింగ్ లో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, జిఎం ఇండస్ట్రీస్ నరసింహామూర్తి, మాస్టర్ ట్రైనర్స్, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సును ఢీ కోట్టిన ట్రాక్టర్

### ఇద్దరు మృతి, పన్నెండు మందికి గాయాలు

### మద్యం మత్తులో డ్రైవర్ నిర్వాకం..?

**వరంగల్ /పర్వతగిరి ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని శ్రీనగర్ క్రాస్ రోడ్ వద్ద సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతి వేగంగా దూసుకొచ్చిన ట్రాక్టర్, స్కూల్ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్తో పాటు ఒక చిన్నారి(రెహమాన్) మృతి చెందగా, మరో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. స్కూల్ బస్సులో ఉన్న 40 మంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

### అతివేగమే ప్రమాదానికి కారణం

స్థానికుల కథనం ప్రకారం.. అన్నారం షరీఫ్ దర్గాలో కందూరు వేడుక ముగించుకుని 12 మంది ప్రయాణికులతో ట్రాక్టర్ వరంగల్ వైపు వస్తోంది. ఈ క్రమంలో తీగ రాజుపల్లికి చెందిన నోటరీడం స్కూల్ బస్సు ఎదురుగా వచ్చింది. ట్రాక్టర్ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో పాటు అతివేగంగా నడపడం వల్ల నియంత్రణ కోల్పోయి బస్సును ఢీకొట్టాడు. ఢీకొన్న వేగానికి ట్రాక్టర్ డబ్బా పల్టీ కొట్టి ప్రయాణికులు చెల్లాచెదురుగా పడిపోయారు.





### - చికిత్స పొందుతూ మృతి

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ట్రాక్టర్ డ్రైవర్, ఒక చిన్నారి(రెహమాన్) మరణించారు. గాయపడిన 12 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

### -తప్పిన పెను ప్రమాదం

ప్రమాద సమయంలో స్కూల్ బస్సులో సుమారు 40 మంది విద్యార్థులు ఉన్నారు. బస్సు డ్రైవర్ అప్రమత్తతతో వ్యవహరించడం, ట్రాక్టర్ సైడ్ నుంచి తగలడంతో పిల్లల కు తృటిలో ప్రాణాపాయం తప్పింది. పిల్లలకు స్వల్ప గాయాలు మాత్రమే కావడంతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఆర్థిక అవగాహన పెంపొందించడంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ కీలకం

## ఫైనాన్షియల్ లిటరసీ వీక్ --2026 కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర)** : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్ –-2026 కార్యక్రమాన్ని వరంగల్ జిల్లాలో అధికారికంగా ప్రారంభించారు. వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వరంగల్ జిల్లా సత్య శారద, ఐఏఎస్ పోస్టర్ ఆవిష్కరణ ద్వారా ఫైనాన్షియల్ లిటరసీ వీక్–-2026ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ కార్యాలయం, వరంగల్ ఆధ్వర్యంలో హవేలి రాజు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ాణవీ), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జి. సంధ్యా రాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), టి. సుమ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, వరంగల్, ఉమా రాణి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నర్సంపేట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్తలు, కేవైసీ (ఖ్జ) నవీకరణ అవసరం, ఆర్థిక మోసాల నివారణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఫైనాన్షియల్ లిటరసీ వీక్--2026 సందర్భంగా వరంగల్ జిల్లాలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో బ్యాంకుల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు, గ్రామసభ ఆధారిత ప్రచారాలు మరియు ఖాతాదారుల సమావేశాలు నిర్వహించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించిన ఆర్థిక అవగాహన సందేశాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయనున్నట్లు తెలిపారు.

## చిన్నతనం నుండే పోటీతత్వం అలవర్చుకోవాలి

### డాక్టర్. పల్లెపాడు దామోదర్



**సంగెం ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర :** సంగెం ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంగెం మండలంలోని కాపుల కనిపర్తి. గవిచెర్ల ఉన్నత పాఠశాలలో. సంగెం విద్యాభారతి హైస్కూల్ లో దుష్పరిణామాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా డాక్టర్ పల్లెపాడు దామోదర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదవాలి అన్నారు, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎలాంటి బలహీనతలు ఉండరాదని ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలని , బలహీనతలు జయించిన వారే బలవంతులు అవుతారని అన్నారు. విద్యార్థులు చదువులతోపాటు ఆటలు ,వ్యక్తిత్వ వికాసం పై దృష్టి పెట్టాలని అన్నారు.
ముఖ్యం గా బాలల హక్కులు,రక్షణ చట్టాలు, సహకార వ్యవస్థలు,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మొదలగు విషయాలను తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్వోదయ నిర్వహించిన పోటీలో గెలుపొందిన 27 మంది విద్యార్థులకు బ్యాగ్స్, నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమలలో గవిచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి. ఉపాధ్యాయులు పద్మజ. రాజన్న. మధు సర్వోదయ ఫీల్డ్ ఆఫీసర్ వనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పారా త్రో బాల్ నేషనల్ ఫెడరేషన్ కప్పులో కాంస్య పథకం సాధించిన రమాదేవి

**పర్వతగిరి, ఫిబ్రవరి 9 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పోకల రమాదేవి ఈనెల 3 నుండి 5 వరకు పారా త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రంలోని సింగానియా యూనివర్సిటీలో జరిగిన పారా త్రో బాల్ నేషనల్ ఫెడరేషన్ కప్-2026 లో కాంశ్య పథకం సాధించారు. చిన్నతనంలోనే మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ, క్రీడల పట్ల మక్కువ పెంచుకొని జాతీయస్థాయిలో వివిధ పథకాలను సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



## మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల చైతన్యానికి స్వీప్ కార్యక్రమం





**వరంగల్ జిల్లా/ వర్ధన్నపేట ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర) :** మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో అవగాహన పెంపొందించి, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా చైతన్యం కల్పించేందుకు సోమవారం వర్ధన్నపేట పట్టణంలో స్వీప్ కార్యక్రమం, అవగాహన ర్యాలీ నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమా, ఏసీపీ నర్సయ్య, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, ఎంపిడిఓ వెంకట రమణ, తహసీల్దార్ విజయ్, హాజరై ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత గల ఓటరు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు.ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటిచెప్పే నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. పోలింగ్ తేదీ, పోలింగ్ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మొదటిసారి ఓటు వేయనున్న యువ ఓటర్లను పెద్ద సంఖ్యలో పోలింగ్‌కు రావాలని ప్రోత్సహించారు. స్వీప్ కార్యక్రమం ద్వారా మునిసిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించామని అధికారులు తెలిపారు. ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకుంటేనే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, స్వీప్ వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహన




**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జనరల్ అబ్జర్వర్ కిల్లు శివకుమార్ నాయుడు సమక్షంలో పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టగా, కలెక్టర్, జనరల్ అబ్జర్వర్‌లు దానిని నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వర్తించేందుకు మూడవ ర్యాండమైజేషన్ ద్వారా మొత్తం 80 మంది ప్రిసైడింగ్ అధికారులు, 80 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 240 మంది ఇతర పోలింగ్ అధికారులను కేటాయించారు. ఈ సందర్భంగా 17 మంది సూక్ష్మ సూక్ష్మ పరిశీలకులను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అదేవిధంగా 20 శాతం రిజర్వ్ సిబ్బందిని కూడా ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు.జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి నర్సింహ మూర్తి, ఎన్నికల డిటి రంజిత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భట్టు తండా గిరిజన విద్యార్థి భట్టు తిరుపతి కి డాక్టరేట్ ప్రదానం



**పర్వతగిరి, ఫిబ్రవరి 9 ( విజన్ ఆంధ్ర ):** బట్టు తిరుపతి కి డాక్టరేట్, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామం(భట్టు తండా) కు చెందిన భట్టు తిరుపతి కి ఉస్మానియా యూనివర్సిటీ విశ్వ విద్యాలయం ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ డిగ్రీ ని ప్రదానం చేసింది "ప్రొటెక్షన్ అఫ్ క్రోఫ్స్ ఫ్రొం వైల్డ్ అనిమల్స్ యూసింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్" అనే అంశం పై ఉస్మానియా యూనివర్సిటీ కి చెందిన కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ డి . లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ అఫ్ ఐటీ సిబిఐటీ హైదరాబాద్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



# విజయవంతంగా ఐదు రోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం ముగింపు






**వరంగల్ టౌన్ ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర) :** మేరా యువ భారత్ -- వరంగల్, యువజన వ్యవహారాలు ఁ క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమం ఈ నెల 5 నుంచి 9 వరకు హనుమకొండ బాలసముద్రంలోని యూత్ హాస్టల్‌లో విజయవంతంగా జరిగింది. నిర్వహించిన ముగింపు సమావేశానికి వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అంతర్రాష్ట్ర సమ్మేళనంలో కేరళ రాష్ట్రానికి చెందిన 37 మంది యువతీ-యువకులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను అవగాహన చేసుకోవడం, చారిత్రక ప్రదేశాల సందర్శన ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడం, ఇతర రాష్ట్రాల యువత తమ సంస్కృతి-సంప్రదాయాలను స్థానిక యువతకు పరిచయం చేయడం, జాతీయ సమైక్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.

ఈ సందర్భంగా కమిషనర్ చాహత్ బాజ్పయి మాట్లాడుతూ, విభిన్న మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశంలో యువత దేశభక్తి భావంతో జాతీయ సమైక్యతను బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని అన్నారు. యువత నైతిక విలువలను నేర్చుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా సేవ రంగాలపై కూడా యువత దృష్టి సారించాలని చెప్పారు. విద్యా, వైద్య రంగాల్లో యువత మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు.

సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత మాట్లాడుతూ యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, సాంఘిక రుగ్మతలపై ప్రజలను చైతన్యం చేయవలసిన అవసరం ఉందని, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మొబైల్ అడిక్షన్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ ఆధ్వర్యంలో నడపబడుతున్న జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఖాజా మసియోద్దీన్ మాట్లాడుతూ యువత నైపుణ్యాలను అలవర్చుకుంటేనే భవిష్యత్ లో ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు.

అనంతరం కేరళ రాష్ట్రం నుండి పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు మరియు మెమొంటోలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ -- వరంగల్ ఉప సంచాలకులు శ్రీ చింతల అన్వేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపేల్లి మధు, సూపరింటెండెంట్ దేవి లాల్, ఖమ్మం సూపరింటెండెంట్ భాను, జన శిక్షణ సంస్థాన్ ప్రతినిధి డా. తిరుపతి, మై భారత్ వాలంటీర్లు వెల్దండ సురేష్, నవీన్ యాదవ్, వస్థల్య, హార్షిని కర్ణాటక రాష్ట్ర యువజన ప్రతినిధులు, స్థానిక యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్ వరల్డ్ కప్ విజేత నూనవత్ అనితకు సన్మానం

### పల్లవి మోడల్ స్కూల్- చైర్మన్ రాచకొండ అశోక్ చారి, కరెస్పాండెంట్ గంజి మహేందర్



**పర్వతగిరి, ఫిబ్రవరి 9 ( విజన్ ఆంధ్ర )** :పల్లవి మోడల్ స్కూల్లో ఈ రోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో షూటింగ్ బాల్ వరల్డ్ కప్ విజేత నూనవత్ అనిత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం అయిన స్కూల్ చైర్మన్ రాచకొండ అశోక్ చారి, కరెస్పాండెంట్ గంజి మహేందర్, డైరెక్టర్ కోటగిరి రమేష్ , అలాగే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు విద్యార్థులు హాజరై ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీనివాస్ మరియు చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు.రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో నిర్వహించిన షూటింగ్ బాల్ పోటీల్లో నూనవత్ అనిత అద్భుతమైన ప్రతిభ కనబరిచి వరల్డ్ కప్‌ను గెలుచుకోవడం ద్వారా దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ఈ సందర్భంగా పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం ప్రశంసించింది. గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం ప్రతి విద్యార్థికి గొప్ప ప్రేరణగా నిలుస్తుందని వారు తెలిపారు.

ఇలాంటి ఘన విజయాలు విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం వంటి మంచి విలువలను అలవర్చుతాయని యాజమాన్యం పేర్కొంది. నూనవత్ అనిత గారి ప్రయాణం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని, భవిష్యత్తులో ఆమె ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించింది.

ఈ సందర్భంగా నూనవత్ అనిత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రమశిక్షణతో పాటు పట్టుదల ఉంటే ప్రతి విద్యార్థి తన లక్ష్యాలను సాధించగలడని అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక బలాన్ని కూడా పెంచుతాయని ఆమె పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే పల్లవి మోడల్ స్కూల్ లక్ష్యమని యాజమాన్యం మరోసారి స్పష్టం చేసింది.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**సంగెం ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర:** మండలంలోని లోహిత గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కుమార్, వెంకటాపు గ్రామానికి చెందిన కొత్తపెల్లి సారంగపాణి మృతిచెందారు. విషయం తెలుసుకున్న రజక సంఘం మండల అధ్యక్షులు బొడ్డు పెల్లి వెంకట్రాజం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించరు. మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో రజక సంఘం మండల ఉపా అధ్యక్షులు అలుగునూరి రమేష్ గౌరవ అధ్యక్షులు మునుకుంట్ల మోహన్, కోశాధికారి బొడ్డుపల్లి రాములు, ప్రధాన కార్యదర్శి బర్ల సుమన్, మండల కమిటీ సలహాదారులు గట్టి కొప్పుల ఎల్లయ్య, లోహిత గ్రామ రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి యాదగిరి, ఉపాధ్యక్షులు ఉద్రయ్య, కార్యదర్శి బొడ్డుపెల్లీ ఏకాంబరం, కోశాధికారి ఉప్పలయ్య, సంఘ సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కోలా శ్రీనివాస్ పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

**వర్ధన్నపేట , ఫిబ్రవరి 9 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లావర్ధన్నపేట నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకి చెందిన కోల శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మరణించాగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ సోమవారం వారి నివాసానికి వెళ్లి వారి పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మెట్టుపల్లి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, 12 వార్డుల అభ్యర్థులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.. వర్ధన్నపేట అభివృద్ధి చేస్తాం..

## ముగింపు ప్రచారంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు


**వర్ధన్నపేట, ఫిబ్రవరి 9 ( విజన్ ఆంధ్ర ):**వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

12వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుపల్లి వాణి - కుమారస్వామి మరియు 8వ వార్డు అభ్యర్థి పాలకుర్తి సారంగపాణి గార్లను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించినారు. ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ కేటీర్ లుచ్చగాడు అని, గతంలో ఎటువంటి అభిప్రాయ సేకరణ లేకుండా తండాలను మున్సిపాలిటీలో కలిపారని, ఇప్పుడు తిరిగివారే విమర్శలు చేస్తున్నారని, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏ వార్డులో అయితే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించారో అ వార్డులో మేము ఓట్లు అడగమని, దళిత బంధు 10 లక్షలు ఇస్తామని చెప్పారని, ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. నిన్న వర్ధన్నపేటలో దొర అహంకారంతో కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, ప్రజా పాలనను కొనసాగిస్తూ పేదలకు అనునిత్యం అందుబాటులో ఉంటున్న సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని, తాను 35



సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించాలని, పోలీసులను అడ్డం పెట్టుకొని మీరు ఏం చేశారో మొత్తం నాకు తెలుసు అని ఎమ్మెల్యే అన్నారు.

పదేళ్ల మీ పాలనలో ఏం చేశారో ప్రజలకు చెప్పాలి తప్ప సీఎం రేవంత్ రెడ్డిపై ఇష్టం ఉన్నట్టు మాట్లాడితే ఊరుకోమని, సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడే స్థాయి కేటీఆర్ ది కాదని ఎమ్మెల్యే మండిపడ్డారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని తండాల అంశంపై తాను అసెంబ్లీలో మాట్లాడానని, రాబోయే మూడేళ్లలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.



పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరు ప్రజా ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారని, వర్ధన్నపేటలో మాజీ ఎమ్మెల్యే ఏం చేసారో ప్రజలందరికీ తెలుసు అని, రియల్ ఎస్టేట్, భూ-కబ్జాలు, కాంట్రాక్టులు, మాజీ ఎమ్మెల్యే మండలానికి గెస్ట్ హౌస్ లు కట్టుకున్నారని, నేను గెస్ట్ హౌస్లు కట్టుకోవడానికి రాలేదని వర్ధన్నపేట సమగ్రాభివృద్ధికి కృషి చేస్తూ మీ సేవలో నిమగ్నం అయ్యేందుకు రాజకీయాల్లోకి వచ్చానని, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమను ఆదరించి 12 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమానంగా ఇద్దామని ఎమ్మెల్యే అన్నారు.

---

# మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

**వర్ధన్నపేట లో అరాచక పాలన,గుండాగిరి,బెదిరింపు రాజకీయాలను బొంద పెట్టండి**

**మున్సిపల్ ఎన్నికలల్లో కాంగ్రెస్ ను ఓడించాలి..**

**అభివృద్ధికి కేరాఫ్ గా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలి..**

**వర్ధన్నపేట మున్సిపాలిటీ లో గులాబీ జెండా ఎగరడం ఖాయం..**

**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**వర్ధన్నపేట, ఫిబ్రవరి 9 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చివరి రోజు 12 వార్డుల బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా భారీ రోడ్ షో ద్వారా

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 1వ వార్డు తుమ్మల యాకయ్య , 2 వ వార్డు సభ్యురాలు బానోత్ జ్యోతి-నవీన్, 3వ వార్డు సభ్యులు గుజ్జ వీర రాఘవరావు , 4వ వార్డు సభ్యురాలు లునావత్ జుమ్మి- వసంత నాయక్ , 5వ వార్డు సభ్యురాలు సపావత్ మంగి వెంకన్న , 6వ వార్డు సభ్యులు భూక్య రామన్న , 7వ వార్డు తిరుపతి సురేష్ , 8వ వార్డు సభ్యులు బానోతు శ్రీనివాస్ , 9వ వార్డు సభ్యురాలు సింగరబోయిన రమ-రాజశేఖర్ ,10వ వార్డు సభ్యురాలు తుమ్మల అరుణ-శ్రీధర్ , 11వ వార్డు సభ్యులు సిలివెరు కుమారస్వామి, 12వ వార్డు సభ్యురాలు గుండె స్వప్నిక-రవి గారి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ బైక్ ర్యాలీ నిర్వహించినారు.




ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని చూస్తుంటే ఒక సామెత గుర్తొస్తుంది.. బొగ్గును పాలతో కడిగితే తెలుపు రాదు. అలాగే రేవంత్ రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీకి పోయినా ఆయన బుద్ధి మారలేదు, భాష మారలేదు. హార్వర్డ్ కు వెళ్లి అక్కడి పరువు తీశాడు. నా ఎత్తు గురించి, కేటీఆర్ ఇంగ్లీష్ గురించి, పేగులు-లాగులు అంటూ మాట్లాడితే.. అవ్వతాతల కడుపు నిండుతుందా? నీ బూతులతో పేదోడి ఆకలి తీరుతుందా..రేవంత్ రెడ్డి మామూలోడు కాదు.. ఏకంగా దేవుళ్లనే మోసం చేశాడు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తానని రాష్ట్రంలోని అన్ని దేవుళ్ల మీద ఒట్టేసి మాట తప్పాడు. రావయ్యా రేవంత్ రెడ్డి.. పోలీసులు లేకుండా వర్ధన్నపేట చౌరస్తాకు రా. ఎవరికి రుణమాఫీ అయ్యిందో, ఎవరికి కాలేదో తేలుతుంది సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో బాండ్ పేపర్ల మీద సంతకాలు పెట్టించి ఆరు గ్యారెంటీలు ఇస్తామన్నారు. ఈ రెండున్నరేళ్లలో ఏ ఒక్కటైనా అమలు చేశారా?

అవ్వతాతలకు రూ. 4000 పెన్షన్ ఇస్తామన్నారు.. ఇచ్చారా?

ఆడబిడ్డలకు రూ. 2500, తులం బంగారం ఇస్తామన్నారు.. ఇచ్చారా?రైతుబంధుకు ఎసరు పెట్టారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, కేసీఆర్ కిట్.. అన్నీ బంద్ పెట్టారు.వర్ధన్నపేట లో అభివృద్ధి జరిగింది కేసీఆర్ హయాంలోనే.నర్సంపేటలో మెడికల్ కాలేజీ ఇచ్చింది కేసీఆర్ కాదా?జిల్లా చేసింది కేసీఆర్ కాదా?రోడ్లు బాగు



చేసి, ఇక్కడి భూముల విలువ పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వం..కాంగ్రెస్ వచ్చి రెండున్నరేళ్లయింది.. వర్ధన్నపేట లో ఒక్క రూపాయి పని చేశారా..

కేసీఆర్ ఉన్నప్పుడు ఆటో డ్రైవర్ కు చెప్పినా యూరియా బస్తాలు ఇంటికి వచ్చేవి. ఇప్పుడు రేవంత్ రెడ్డి వచ్చాక యూరియా దొరకడమే గగనమైంది. అప్పుడు 24 గంటల కరెంట్ ఉంటే.. ఇప్పుడు 12 గంటలు కూడా సక్కగా ఇస్తలేరు.

వర్ధన్నపేట లో గుండాగిరి చేసే వాళ్లు కావాలా..ప్రజలకు సేవ చేసే నాయకులు కావాలా? ఆలోచించుకోండి.

మా కార్యకర్తలకు నేను అండగా ఉంటా. వాళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు. మర్యాదకు మర్యాద.. దేనికైనా సిద్ధం.

నా ఇంటికి నీ ఇల్లు ఎంత దూరమో.. నీ ఇంటికి నా ఇల్లు అంతే దూరం. గుర్తుపెట్టుకో అని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మెట్టుపల్లి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, 12 వార్డుల అభ్యర్థులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.